batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

17 నవంబర్ 2026
మంగళవారం

తాజా వార్తల సద్దిమూట


కేంద్ర పర్యాటక మంత్రిని కలిసిన ఎంపీ అర్వింద్



2 లో

నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని పర్యాటక సాంస్కృతిక విషయాలలో టూరిజం శాఖ సహకరించాలని నిజామాబాద్ పార్లమెంట సభ్యులు అర్వింద్ ధర్మపురి కేంద్ర మంత్రిని కోరారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర పర్యాటక సాంస్కృతిక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను మర్యాద పూర్వకంగా కలిసారు.

– వెబ్ డెస్క్, బతుకమ్మ



పాత సబ్ స్టేషన్లకు రూ.కోట్లు

- తుప్పుపట్టిన పరికరాల మార్పు.. 2
- విద్యుత్ సరఫరాలో సామర్థ్యం పెంపే లక్ష్యం

నిజామాబాద్ పరిధిలో 25 ఏళ్లకు పైగా సేవలంది స్తున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లను దశలవారీగా ఆధునికీక రించి, వాటి సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్ పీడీసీఎల్) ప్రత్యేక చర్యలు చేపడుతోం దని సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.వి.రాజేశ్వర్ రావు తెలిపారు. పాత సబ్ స్టేషన్లలో కాలక్రమేణా అరిగిపోయిన, తుప్పుపట్టిన పరికరాలను గుర్తించి వాటి స్థానంలో నూతన పరికరాల ను ఏర్పాటు చేస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నంతో సబ్ స్టేషన్లను తీర్చిదిద్దుతున్నామన్నారు.

– నిజామాబాద్, బతుకమ్మ

కామారెడ్డి మెడికల్ కాలేజీ అభివృద్ధికి

రూ.24.40 కోట్ల నిధులు మంజూరు

- త్వరలో క్రిటికల్ కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ప్రారంభం.
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్
- వైద్య, విద్య, మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు.

5



కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం రూ.24 కోట్ల 40 లక్షల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వు లు జారీ చేసిందని ప్రభుత్వ సలహా దారు మహమ్మద్ అలీ షబ్బీర్ వెల్ల డించారు. మెడికల్ కాలేజీలో చేపట ్టనున్న అభివృద్ధి పనులు, అదనపు మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వివరాలను ఆయన

– కామారెడ్డి, బతుకమ్మ

ఫోర్జరీ సంతకాలతో డబుల్ బెడ్ రూం కబ్జా...!

ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితురాలు



2 లో

ప్రభుత్వం కేటాయించిన రెండు పడకగదుల ఇంటిని యజమానికి సంబంధం లేకుండానే ఫోర్జరీ పత్రాలతో కబ్జా చేసిన వ్యవహారం ఫిర్యాదుతో వెలుగు చూసింది.

– బాన్సువాడ, బతుకమ్మ

హరీష్ రావు చేసిన అవినీతిపై

నిగ్గు తేల్చాల్సిందే..!

- త్వరలోనే బైరవ వాహనంలో రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపడుతాం 2 లో
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



మాజీ మంత్రి హరీష్ రావు అవినీతిపై నిగ్గు తేల్చాల్సిందేనని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల మరోసారి డిమాండ్ చేశారు.

– నిజామాబాద్, బతుకమ్మ

పాత సబ్ స్టేషన్లకు రూపురేఖలు

ఇప్పటివరకు 30 సబ్ స్టేషన్ల ఆధునికీకరణ పనులు పూర్తిచేయగా, మరో 5 సబ్ స్టేషన్లలో పనులు పురోగతిలో ఉన్నాయన్నా రు.ఈ ఆధునికీకరణ కార్యక్రమంలో భాగంగా తుప్పుపట్టిన స్ట్రక్చరల్ ఛానల్స్ లను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయడం, పెరుగుతున్న విద్యుత్ లోడుకు అనుగుణంగా కండక్టర్ల సామర్థ్యాన్ని పెంచడం, పాత ఎయిర్ బ్రేక్ (ఏబీ) స్విచ్ల స్థానంలో కొత్తవి అమర్చడం వంటి పనులు చేపడుతున్నట్లు వివరించారు. సర్క్యూట్ బ్రేకర్లకు అవసరమైన కొత్త విడిభాగాలను అమర్చడం తో పాటు బస్బార్లు, ఐసోలేటర్లు, ఇతర కీలక విద్యుత్ పరికరాలను సమగ్రంగా తనిఖీ చేసి, అవసరమైన మరమ్మతు లు, మార్పులు చేపడుతున్నామని పేర్కొన్నారు.సబ్ స్టేషన్లలోని పవర్ ట్రాన్స్ ఫార్మర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, వాటి నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామ న్నారు. విద్యుత్ సరఫరా అంతరాయాలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా వేసవికాలంలో, వ్యవసాయ విద్యుత్ వినియోగం అధికంగా ఉండే సమయాల్లో పెరిగే విద్యుత్ డిమాండ్ ను సమర్థవం తంగా ఎదుర్కొనేందుకు ఈ ఆధునికీకరణ పనులు ఎంతగానో దోహదపడతా యని తెలిపారు. పాత పరికరాల స్థానంలో నూతన పరికరాలను ఏర్పాటు చేయడం వల్ల సబ్ స్టేషన్ల పనితీరు మెరుగుపడటంతో పాటు విద్యుత్ లోడ్ను సమర్థవంతంగా నిర్వహించే సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. విద్యుత్ పరికరాల ఆధునికీకరణ పనులన్నింటినీ నిర్దేశిత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చేపడుతూ ప్రాధాన్యత క్రమంలో మిగిలిన పాత సబ్ స్టేషన్లను సైతం ఆధునికీకరించేందుకు చర్యలు కొనసాగిస్తున్నా మని ఎస్.ఈ. తెలిపారు.

హరీష్ రావు చేసిన అవినీతిపై నిగ్గు తేల్చాల్సిందే..!

ఆయన చేసిన అవినీతిపై ప్రజాక్షేత్రంలో కొట్లాడటంతో పాటు చట్టపరంగా, న్యాయపరంగా ఉన్న అన్ని మార్గాల ద్వారా పోరాటం చేస్తామని చెప్పారు. సోమవారం నిజామాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న ఆమె మీడియాతో మాట్లాడారు. హరీష్ రావు అవినీతికి సంబంధించి అన్ని ఆధారాలను సీబీసీఐడీకి, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కు కూడా పంపిస్తామని చెప్పారు. తప్పు చేసిన వారెవరైనా సరే కచ్చితంగా వారికి శిక్ష పడాలన్నదే తమ విధానమన్నారు. ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో కరువు పరిస్థితులుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కవిత మండిపడ్డారు. నిన్న ప్రధాని మోడీని కలిసిన ఆయన కనీసం ఈ అంశంపై మాట్లాడకపోవ టం ఆశ్చర్యం కలిగిస్తోం దన్నారు. రాష్ట్రంలో కరువు, రైతుల బాధలు, పంటల పరిస్థితిని ప్రధానికి వివరించి సాయం కోరాలన్న స్పృహ కూడా సీఎం కు లేదన్నారు. పెండింగ్ లో ఉన్న బీసీ బిల్లు గురించి కూడా ప్రధానితో ప్రస్తావించక పోవటం అన్యాయమని ధ్వజమెత్తారు. ప్రజలకు సంబంధించిన అంశాలను పక్కన పెట్టి కేవలం కాంట్రాక్ట్ లు, కమీషన్ల గురించి మాట్లాడుకున్నా రని విమర్శించారు. రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించా లని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో గానీ, తెలంగాణ వచ్చిన తర్వాత గానీ రైతులను పంటలు వేయవద్దని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అని చెప్పారు. పంటలు వేయకపోతే రైతులకు ఏం పరిహారం ఇస్తారో చెప్పాల న్నారు. ఎకరాకు రూ. 25 వేలు పరిహారం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా భైరవ వాహనంలో యాత్ర

ప్రజలకు ఉచిత విద్య,?వైద్యం అందాలన్న సంకల్పంతో ఉందని, అదే విధంగా సామాజిక న్యాయం ప్రతి వర్గానికి అందాలన్నదే తమ అభిమతమని కవిత అన్నారు.పాంచజన్య సంకల్పంలో భాగంగా భైరవ వాహనంలో త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపడతామన్నారు. నిరుద్యోగులను మోసం చేసి కనీసం జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించని కాంగ్రెస్ కు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పాలని కోరారు. ప్రతిపక్షం బీఆర్ఎస్, బీజేపీ లు కాంగ్రెస్ ను ప్రశ్నించకుండా కాలం వెళ్లదీస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల్లో చైతన్య శక్తిని నింపేలా తాము కృషి చేస్తున్నామని గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఇంటర్మీడియేట్ బోర్డును రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం సరికా దని దానిపై మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించను న్నామని చెప్పారు.

ఫోర్జరీ సంతకాలతో డబుల్ బెడ్ రూం కబ్జా..!

గత ప్రభుత్వ హయంలో కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని తాడ్కోల్ శివారులో అప్పటి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి వందల డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించిన విషయం తెల్సిందే. బాన్సువాడకు చెందిన పాశం నర్సవ్వ అనే మహిళకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్ నం.15/2బిహెచ్ కె/2022 పై 2022 సెప్టెంబర్ 21న సీరియల్ నం.32 ద్వారా ఇళ్లు నిర్మాణం కేటాయించారు. సదరు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ.5 లక్షల నిధులకు తోడు సొంత డబ్బులతో ఇంటి నిర్మాణం పూర్తి చేసింది. మున్సిపల్ అధికారులు 1-7-98/1/ఏ/1ను అలాట్ మెంట్ చేశారు. సదరు ఇంటిలో తాము లేని సమయంలో పిట్లం మండలం రాంపూర్ కు చెందిన మహిళ, బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ కు చెందిన మరో వ్యక్తి కబ్జా చేశారు. ఈ విషయంపై మున్సిపాల్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే బాధితురాలికి న్యాయం జరుగకపోగా అఖిల అనే మహిళ పేరు మీద తన ఇంటి నంబర్ కే బై2గా నమోదు చేసి ఫోర్జరీ అగ్రిమెంట్ ద్వారా మార్చరని ఫిర్యాదు చేశారు. తన అనుమతి లేకుండా ఎలక్ట్రికల్ మీటర్ ఏర్పాటు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు ఇంటిని ఎవరు విక్రయించలేదని, దానిపై ఎలాంటి ఆర్థిక లావాదేవిలు తెలిపారు. కావున తమపై దయఉంచి విజిలెన్స్ విచారణ జరిపి ఫోర్జరీ సంతకాలపై పోలీసులచే విచారణ జరిపి న్యాయం చేయాలని పాశం నర్సవ్వ కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్లను ఫిర్యాదులో ప్రస్తావించారు. మున్సిపల్ అధికారులు ఎలాంటి పరిశీలన చేయకుండానే పాత ఇంటి నంబర్ కు బై నంబర్ ఇచ్చి అక్రమణకు ఎలా సహకరించారని వాదనలున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం ఫోర్జరీ సంతకాలపై, అక్రమ కబ్జాపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలి

అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహా పడిపూజ





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : అయ్యప్ప ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. మండల పూజను పురస్కరించుకొని ఇందూరులోని అయ్యప్ప ఆలయంలో మహా పడిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప ఆశీస్సులతోనే తాను ఎమ్మెల్యేగా గెలుపొందాన న్నారు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా పడిపూజ చేయడం దైవానుగ్రహం అన్నారు. ఇందూరులో ప్రతి ఏడాది అయ్యప్ప మాలధారుల సంఖ్య పెరుగుతుందన్నారు. శబరిమలలో ఎలాగైతే ఆలయం ఉంటుందో అదే మాదిరిగా ఇందూరులో ఉండడం విశేషమన్నారు. మహా పడిపూజను ధన్ పాల్ ఉదయ్ కుమార్ స్వామి నిర్వహించారు. పూజా కొనసాగుతున్నంత సేపు పార్థి రాజేందర్ గాన బృందం ఆలపించిన భక్తి పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మాలధారులు భక్తి పారవశ్యంలో మునిగారు. కార్యక్రమంలో పలువురు గురు స్వాములు, బీజేపీ కార్పొరేటర్లు పాల్గొన్నారు

కవితక్క కు ఘన స్వాగతం

భిక్కనూర్ టోల్ గేట్ వద్ద సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం



బిక్కనూర్, బతుకమ్మ : తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవితక్క నిజామాబాద్ వెళ్తున్న తరుణం లో సోమవారం తెలంగాణ రక్షణ సేన ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో కవితక్కని భిక్కనూర్ టోల్ గేట్ వద్ద కలిసి పుష్ప గుచ్ఛం అందజే శారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ సంపత్ గౌడ్ మాట్లాడుతూ కవితక్కతోనే తెలంగాణ లో బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ లో టి ఆర్ ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. అంతకు ముందు కవితక్క కు పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో టి ఆర్ ఎస్ మండల సదాశివనగర్ అధ్యక్షుడు సాయగౌడ్, లింగంపేట్ అధ్యక్షుడు సాయిరాం, జిల్లా యూత్ అధ్యక్షుడు జైల్ సింగ్, గాంధారి అధ్యక్షులు కృష్ణ మూర్తి, మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, తాడ్వాయి సీనియర్ నాయకులు సంతోష్, సదాశివనగర్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు శివ, రాము, వినోద్, టి ఆర్ ఎస్ సదాశివనగర్ మహిళ అధ్యక్షురాలు సంధ్యా, రామారెడ్డి మహిళ అధ్యక్షురాలు లత, గాంధారి మహిళా అధ్యక్షురాలు సునీత, లింగంపేట్ మహిళ అధ్యక్షురాలు సావిత్రి, వడ్ల లత, కుమ్మరి గంగమణి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పర్యాటక మంత్రిని కలిసిన ఎంపీ అర్వింద్

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో చారిత్రాత్మక స్థలాలు, పర్యాటక స్థలాలు ఉన్నాయని దాని డెవలప్ మెంట్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని కోరారు. వందల ఏళ్ళ చరిత్ర కలిగిన ప్రాంతాలుగా ప్రసిద్ధి చెందాయని, వాటిని అభివృద్ధి చేస్తే రాబోయే తరాలకు చరిత్రను, సాంప్రదాయాలను చూపించిన వారవుతామని ఎంపీ అర్వింద్ కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ పేర్కొన్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో

ఆత్మవిశ్వాసంతో రాణించాలి

ఏపీఎం ప్రమీల



భీమ్ గల్, బతుకమ్మ :ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఏపీఎం ప్రమీల సూచించారు.భీమ్ గల్ మండల ఐకేపీ ఆధ్వర్యంలో శుభోదయం పాఠశాలలో దివ్యాంగుల బాలల దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎం మాట్లాడుతూ దివ్యాంగులు సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో పాల్గొనాలని, ఎక్కడా ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దివ్యాంగులు, ఇతర బాలలకు డ్రాయింగ్, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సీసీ సుమలత, సీనియర్ సీసీలు పురస్తు నరేష్, వర్ధం శ్రీనివాస్, మండల అకౌంటెంట్ గణేష్, ఆపరేటర్ ముత్యం, పాఠశాల సిబ్బంది వరలక్ష్మి, లక్ష్మి, మండల దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ...లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత.

ఒక్క పేద కుటుంబం కూడా సంక్షేమ పథకాలకు దూరం కావొద్దు

ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి





బాన్సువాడ, బతుకమ్మ : నిరుపేదల జీవితాల్లో భరోసా నింపుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే తన లక్ష్యమని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాన్సువాడ పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మాజీ ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో ఒక్క పేద కుటుంబం కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదన్నదే తన సంకల్పమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లు నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులు,ఇతర అర్హులైన వారికి ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. పేదల సంక్షేమం, సామాజిక భద్రత, ఆర్థిక చేయూతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ కాసుల విజయ, వైస్ చైర్‌పర్సన్ రేష్మ బేగం ఎజాజ్, తహసీల్దార్ రాజా నరేందర్ గౌడ్, ఎంపీడీవో ఆనంద్, మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు నాయకులు గంగాధర్,నార్ల రవీందర్, అబ్దుల్ వాహబ్, కాజీమ్, దావుద్ తదితరులు పాల్గొన్నారు.

క్రాప్ హాలిడే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

కాంగ్రెస్ ప్రభుత్వంపై మోరల్ శ్రీనివాసరావు ఆగ్రహం



బాన్సువాడ, బతుకమ్మ : రబీ పంట సాగు చేయవద్దంటూ ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించడాన్ని నిరసిస్తూ సోమవారం బీఆర్ఎస్ నాయకుడు మోరల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైతుల నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన ఈ నిరసన కార్యక్రమంలో మోరల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 9.1 టీఎంసీల నీరు నిల్వ ఉన్నప్పటికీ రబీ పంట సాగుకు క్రాప్ హాలిడే ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులు పంటలు పండిస్తేనే ప్రజలందరికీ ఆహారం అందుతుందని, అలాంటి రైతులను పంటలు వేయవద్దని చెప్పడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఘోష పట్టించుకోవడం లేదని విమర్శించారు. క్రాప్ హాలిడే నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ రైతు సమితి అధ్యక్షుడు అంజిరెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి రైతుల పక్షాన నిలబడి ధర్నాలు??నిరసనలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.అనంతరం మోరల్ శ్రీనివాసరావు నాయకత్వంలో బీఆర్ఎస్ నాయకులు??రైతులు బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోచి గణేష్, హకీంతో పాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట సిఐటియు ధర్నా





సమస్యలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కు వినతి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆశా వర్కర్లు కదిలి వచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్,?జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ ఎన్నికల కన్నా ముందు కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్ల సమ్మె శిబిరాలకు హాజరై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 18 వేల వేతనం ఇస్తామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చే మూడు సంవత్సరాలు అవుతున్న ఆశావర్కర్ల సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు జరిపాలని, అదేవిధంగా రెండవ పిఆర్సి అమలు జరిపే సందర్భంలో ఆశావర్కర్లకు కనీసం 30 వేల వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన ఆశా వర్కర్లకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్ కల్పించాలని,రిటైర్ అయిన ఆశ వర్కర్లకు ఐదు లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా చనిపోయిన ఆశావర్కర్లకు అంత్యక్రియల ఖర్చుల కొరకు 50 వేల రూపాయలు చెల్లించాలని, ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించాలని, అదనపు పనులకు అదనపు వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నెలనెలా వేతనాలు ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం ఆశ వర్కర్లకు గత నెల వేతనం ఇంతవరకు చెల్లించలేదని, ముఖ్యమైన పండుగలు ఉన్నప్పటికీ ఆశా వర్కర్ల వేతనాలు చెల్లించకపోవడం అన్యాయం అని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం పై చర్చలు జరపాలని??లేనియెడల డిసెంబర్ 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహించాల్సి వస్తుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నా సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సుకన్య, స్వప్న,?విజయ, నర్సా, రేణుక, ఇందిరా, భాగ్య, లావణ్య, శాంత తదితరులతో పాటు ఆయా పిహెచ్సి ల ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోలీసు ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు

స్వీకరించిన పోలీస్ కమిషనర్ సాయిచైతన్య



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ లో నిర్వహించిన పోలీసు ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. వీటిని పోలీసు కమిషనర్ సాయిచైతన్య స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి?పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు.

జిజిహెచ్‌లో బతుకమ్మ ఆడుతూ కార్మికుల నిరసన



ఇందూర్, బతుకమ్మ : ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐదవ రోజు నిరసనలో భాగంగా జిహెచ్ లో పనిచేస్తున్న కార్మికులు బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని, నిజామాబాద్ జిజిహెచ్ ను వెయ్యి పడకలకు పెంచి శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందిని పెంచడంతో పాటు జాతీయ, పండుగ, ఆర్థిత సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, కవిత, స్వరూప, భారతి, అనురాధ, సావిత్రి, నరసయ్య, సాయి, లాలు, శానిటేషన్ పేషంట్ కేర్ సిబ్బంది పాల్గొన్నారు.

చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ



లింగంపేట, బతుకమ్మ :లింగంపేట మండలంలోని జీవన్‌ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో లింగంపేట, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు 1784 చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన పేద కుటుంబాలకు చేయూత పెన్షన్ ఆర్థిక భరోసాగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలే భరోసా అన్నారు.

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



నిజామాబాద్ సిటీ , బతుకమ్మ : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీక్షిత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 154 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, ఏసీపీ శ్రీశైలంలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఇందూర్, బతుకమ్మ : నగరంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ ప్రాంతంలోని వినాయక్ నగర్ పరిధిలోని 11 కేవీ, వినాయక నగర్ 2 ఫీడర్స్ ఆర్యనగర్ 2 ఫీడర్స్ టవర్స్?పనుల చేయడానికి అవసరమైన నిర్వహణ పనులు చేపడుతున్నందున మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏడీఈ టౌన్ 3 వినోద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కె.వి.ఆర్యనగర్ 2 ఫీడర్స్ విశాల్ మార్ట్ ఏరియా, ఓల్డ్ పోలీస్ స్టేషన్ ఏరియా, జాకీ షోరూం నిజామాబాద్ చికెన్ సెంటర్ ఏరియా, రామరాజు కాటన్ ప్రాంతాలల్లో, 11 కేవీ వినాయక నగర్ 2లోని ఐవోబి బ్యాంకు, మొదటి లేడీ మేయర్ రోడ్డు, ఎల్లెట్ ఎంపోరియం, ఇందూస్?టవర్, ఆకాష్ బైజుస్ ఏరియా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, ముందస్తు ఏర్పాట్లు చేసుకుని, విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా కోరారు.

మెయినాబాద్ టీపీవో గుండు వాణిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

సోదాలలో కోట్ల విలువైన ఆస్తుల గుర్తింపు



సంగారెడ్డి, బతుకమ్మ :మొయినాబాద్ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్న గుండువాణిపై ఏసీబీ అధికారులు ఆదాయానికి మించిన ఆస్తులను కూడబెట్టినట్లు కేసులు నమోదు చేశారు. మొత్తం 6 కోట్ల 76 లక్షల 40 వేల 798 రూపాయల విలువైన ఆస్తులుగా గుర్తించగా బహిరంగ మార్కెట్లో దాదాపు 50 కోట్ల పై చిలుకు ఆస్తులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. సెప్టెంబర్ 30న రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీలో టీపీవోగా పని చేస్తున్న గుండువాణి పంచాయితీ కార్యదర్శి ద్వారా రూ.75 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన విషయం తెల్సిందే. ఏసీబీ అధికారులు గుండువాణిని కస్టడీలోకి తీసుకుని విచారించగా ఆదాయానికి మించిన ఆస్తులు బహిర్గతమయ్యాయి. ప్రధానంగా మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో రెండు ఓపెన్ ప్లాట్లు, జనగామ జిల్లా పాలకుర్తిలో మరొక ప్లాట్లు గుర్తించారు. వాటి విలువ బహిరంగ మార్కెట్లో రూ.87.65 లక్షలుగా గుర్తించారు. రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అక్తాపూర్ లో రూ.63 లక్షల విలువైన రెసిడెన్షియల్ ప్లాట్ ను గుర్తించారు. రంగారెడ్డి జిల్లాలోని జీప్లస్ టూ భవనాన్ని గుర్తించగా దాని విలువ రూ.2.40 లక్షలుగా లెక్కలు తేల్చారు. మహబూబ్ నగర్ జిల్లా కోవిల కొండ మండలంలో ఒక ఎకరం 10 గుంటల వ్యవసాయ భూమిని గుర్తించారు. దాని విలువ రూ.29.70 లక్షలుగా తేల్చారు. రూ.5,47,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. మహబూబ్ నగర్ లోని తుల్జాభవనీ వైన్స్ లో రూ.50 లక్షలతో షేర్ కలిగి ఉన్నట్లు గుర్తించారు. కోటి 30 లక్షలను వివిధ షేర్ ల రూపంలో పెట్టుబడి పెట్టినట్లు గుర్తించారు. బ్యాంక్ లో 7,97,238 రూపాయలు ఉన్నట్లు గుర్తించారు. 2 లక్షల 54 వేల బంగారు ఆభరణాలను, 48 లక్షల విలువైన రెండు కార్లను, 2 లక్షల విలువైన రెండు బైక్ లను ఇంటిలో 5.10 లక్షల విలువైన గృహోపరకరణాలను గుర్తించారు.

నగరంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు

18,19 తేదిల్లో సరస్వతి శిశు మందిర్ స్కూల్లో రెండు రోజుల పాటు ప్రవచనాలు



కామారెడ్డి, బతుకమ్మ : స్వామి అయ్యప్ప సేవా సంఘం,శ్రీ అయ్యప్ప అన్న ప్రసాద సేవ సమితి హిందూ బంధువుల ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ అధ్యక్షుడు నస్కంటి శ్రీనివాస్, ఉదయ గురు స్వామి మాట్లాడుతూ ఈనెల 18, 19వ తేదిల్లో డాక్టర్ బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ఉన్నాయని తెలిపారు. 18న బుధవారం రోజు గోమాత వైభవం పై ప్రవచనం, 19న గురువారం కార్తీకమాస వైభవంపై ప్రవచనం ఉంటుందని హిందూ బంధువులు శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్లో జరిగే 6 గంటల నుండి 8 గంటల వరకు రెండు రోజులపాటు జరిగే ప్రవచాలకు హాజరుకావాలన్నారు. ప్రతిరోజు రెండు గంటల పాటు ప్రవచనం ఉంటుందని అనంతరం అల్పాహారం ఉందని హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని చాగంటి కోటేశ్వరరావు గురువు ప్రవచనం విజయవంతం చేయాలని కోరారు. అయ్యప్ప ఆలయ ప్రధాన కార్యదర్శి గోని శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం రమేష్, అన్నదాన సేవా సమితి అధ్యక్షుడు రాజేందర్, నూకల ఉదయ్, పేపర్ శీను, మోటూరి శ్రీకాంత్, కుంభాల రవి యాదవ్, చాట్ల రాజేశ్వర్, చలివేరి మారుతీ తదితరులు పాల్గొన్నారు.

స్పార్క్ మైండ్ పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి



బాన్సువాడ, బతుకమ్మ : స్పార్క్ మైండ్ పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బాన్సువాడ ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ, డీఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘాల నాయకులు ఎన్.బాల్ రాజ్, జీవన్ రాథోడ్, అర్జాత్ లు మాట్లాడుతూ స్పార్క్ మైండ్ పాఠశాల బిల్డింగ్ లీజ్ డిడ్ సమయం ముగిసినా పాఠశాల యాజమాన్యం ఇంకా బిల్డింగ్ లీజ్ అగ్రి మెంట్ చేసుకోకుండా ఇష్టారీత్యాగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆ పాఠశాల బిల్డింగ్ యజమాని ఈ స్పార్క్ మైండ్ పాఠశాలకు ఇక నుండి తన బిల్డిం గ్ ను అద్దెకు ఇవ్వనని ఎంతవోకి లెటర్ కూడా ఇవ్వడం జరిగిం దన్నా రు. యాజ్యమాన్యం ఇంకా ఆ పాఠశాలకు షిప్టింగ్ పర్మిషన్, బిల్డింగ్ నీ యజమానిని ఒప్పించి లీజ్ కానీ తీసుకోకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారన్నారు. తక్షణమే స్పార్క్ మైండ్ పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని ఆర్డీవోకి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా "కళ్యాణ మార్గ పథికుడు" గ్రంథావిష్కరణ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఇందూరు జిల్లా కేంద్రంలోని ఆర్య సమాజ వేదికపై మహర్షి స్వామి దయానంద సరస్వతి 143వ నిర్యాణోత్సవము సందర్భంగా బలిదానమైన స్వామి శ్రద్ధానందుని ఆత్మకథ స్వయం లిఖిత గ్రంథం "కళ్యాణ మార్గ పథికుడు" గ్రంథాన్ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆర్య సమాజం అధ్యక్షుడు మాంకాల విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ స్వామి శ్రద్ధానంద రచించిన అమూల్యమైన ఆత్మకథా గ్రంథాన్ని డాక్టర్ మర్రి కృష్ణారెడ్డి అనేక శ్రమకోర్చి తెలుగులోకి అనువదించారు. ఈ చారిత్రాత్మక గ్రంథాన్ని ఇందూరు ఆర్య సమాజం ఆధ్వర్యంలో ముద్రించి పాఠకులకు అందజేయడం గొప్ప విషయమని అన్నారు. డాక్టర్ మర్రి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ గ్రంథాన్ని తెలుగులోకి అనువదించే భాగ్యం కలిగినందుకు సంతోషిస్తున్నానమని అన్నారు. ఇందూరు ఆర్య సమాజం మంత్రి, ప్రముఖ ఆర్ష కవి తిరుమల శ్రీనివాస్ ఆర్య మాట్లాడుతూ మహనీయుల జీవితాలను స్మరించుకోవడం అంటే వారి



ఆశయాలను ఆచరణలో పెట్టడమే అని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ చరిత్ర పరిశోధకులు కందకుర్తి యాదవ రావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దత్తు (పిట్లం), ఆచార్య సత్యమిత్ర (కామారెడ్డి), వేదమిత్ర తదితర ఆర్యసమాజికులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నాగారం 50 క్వార్టర్స్ రాజీవ్ గృహకల్ప అపార్ట్ మెంట్ లో మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి బెజ్జం సుజాత మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప అపార్ట్ మెంట్స్ లో బిల్డింగ్ లోకి సరఫరా చేసే బోరు రిపేర్ అయ్యి దాదాపు 6 నెలలు కావస్తోందని, ఈ ఆరు నెలల కాలంలో మేము సొంతింటివాళ్లం మాకు అపార్ట్ మెంట్ ప్రభుత్వం కేటాయించిందని మేము కమిటీ సభ్యులు అని చెప్పుకుంటూ ప్రతి కుటుంబానికి 500 రూపాయలు వసూలు చేశారన్నారు. దాదాపు 40 నుంచి 50 కుటుంబాలు అడిగిన ప్రతిసారి ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు మోటార్ రిపేర్ కాలేదని, మంచినీటి సమస్య తీరలేదని, తాము ఓనరలమని చెలామణి అవుతున్న కొంతమంది రాత్రి పూట 11 గంటల నుంచి 3 గంటల వరకు ఇండ్లలోకి పైపులు వేసుకొని నీళ్ల పట్టుకుంటున్నారన్నారు. మిగతా వారికి వారానికి ఒక్కరోజు అది వాళ్లకు నచ్చిన సమయంలో బోర్ వదిలి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందులు తట్టుకోలేక ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ బెదిరిస్తున్నారని కాబట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ అధికారులు స్పందించి మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం చేయాలని, బోర్ రిపేర్ చేసే బిల్డింగ్ లోకి సరఫరా అయ్యే నీటిని వదలడానికి మున్సిపల్ నుంచే ఒక వ్యక్తిని కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని యేడల రానున్న రోజుల్లో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు మున్సిపల్ ఆఫీస్ ఎదుట ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు రేణుక, లలిత, గంగాధర్, శ్రీదేవి, జుబేర్, శివ, సురేష్, బాబురావు, మంజుల, పుష్ప, పఠాన్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మదన్ మోహన్



ఎల్లారెడ్డి, బతుకమ్మ : అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. లింగంపేట్ పట్టణంలోని జీఎంఆర్ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లింగంపేట్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాలకు చెందిన 1,784 కుటుంబాలకు నూతన పెన్షన్ లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ పెన్షన్ల ద్వారా ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు,ఫైలేరియా బాధితులు తదితర అర్హులైన లబ్ధిదారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనుందన్నారు. లింగంపేట్ మండలం:643 కుటుంబాలకు, ఎల్లారెడ్డి మండలం, మున్సిపాలిటీ: 661 కుటుంబాలకు,నాగిరెడ్డిపేట్ మండలం 480 కుటుంబాలకు మొత్తం 1,784 మంది లబ్ధిదారుల కుటుంబాలకు పెన్షన్ ప్రయోజనం చేకూరిందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పెన్షన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, అర్హులైన కుటుంబాలకు ఆత్మగౌరవంతో జీవించేందుకు తోడ్పడే భరోసా అని పేర్కొన్నారు.నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రతి పేద కుటుంబ సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు మరింత చేయూత అందించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,?కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,సంబంధిత శాఖల అధికారులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస పెన్షన్ రూ.9 వేలకు పెంచాలి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : కార్మికులకు ఇచ్చే నెలవారి పెన్షన్ 9 వేలకు పెంచి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ (బీయూసిఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ పీఎఫ్ కమిషనర్ రాహుల్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.రాజేశ్వర్, ఎం.వెంకన్నలు మాట్లాడుతూ వివిధ పరిశ్రమలలో పనిచేసే కార్మికులు వృద్ధాప్యంలో జీవనం గడపటానికి ఉపయోగపడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 1952 సంవత్సరంలో ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. దీనికి అనుబంధంగానే 1971 లో ఫ్యామిలీ పెన్షన్స్ స్కీం, 1976 ఈడిఎల్ఐ స్కీములను పొందుపరిచారన్నారు. 2005 తరువాత పెన్షన్ కు దరఖాస్తు చేసిన కార్మికులకు నెలకు 200 రూపాయల లోపే పెన్షన్ వచ్చేదన్నారు. దీనితో దేశ వ్యాప్తంగా కార్మికులు కార్మిక సంఘాలు నెలకు కనీస పెన్షన్ 3000 గా ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారన్నారు. ఫలితంగా 2014 సంవత్సరంలో నాటి యూపిఏ ప్రభుత్వం కనీస పెన్షన్ నెలకు 1000 రూ. పెంచుతూ అమలు చేసిందన్నారు. అయితే ఈ పెంపు జరిగి 12 సంవత్సరాలు అయిందని పెరుగుతున్న ధరలకు జీవన వ్యయానికి అనుగుణంగా కనీస పెన్షన్ పెంచాలని కార్మికులు కార్మిక సంఘాలు ఆందోళనలు చేస్తున్నారన్నారు. కానీ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్మికుల డిమాండ్ ను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం కార్మికులందరికీ మినిమం పెన్షన్ నెలకు 9000 రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, రద్దు చేసిన రిటర్న్ ఆఫ్ క్యాపిటల్ (ఆర్ వోసి)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 19న ఢిల్లీలో జరిగే కేంద్ర ఈపీఎఫ్ఓ ట్రస్టీ బోర్డు సమావేశంలో ఈ నిర్ణ యం తీసుకోకపోతే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్,?సహాయ కార్యదర్శి డి.కిషన్ జిల్లా నాయకులు సాయరెడ్డి, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి మెడికల్ కాలేజీ అభివృద్ధికి రూ.24.40 కోట్ల నిధులు మంజూరు

వైద్య, విద్య, మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు.

త్వరలో క్రిటికల్ కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ప్రారంభం.

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.24 కోట్ల 40 లక్షల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వెల్లడించారు. మెడికల్ కాలేజీలో చేపట్టనున్న అభివృద్ధి పనులు,అదనపు మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వివరాలను ఆయన సోమవారం కాలేజీ ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం జీవో నంబర్ 175, హెచ్ఎంఎఫ్ డబ్ల్యూ(సి2) ద్వారా ఈ నిధులను మంజూరు చేసిందని తెలిపారు. మెడికల్ కాలేజీ భవనాలు, బాలుర, బాలికల వసతి గృహాలు, వంటశాల,డైనింగ్ హాల్, ప్రిన్సిపల్ క్వార్టర్స్, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, కాంపౌండ్ వాల్ తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులను వినియోగించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి మెడికల్ కాలేజీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వైద్య విద్యను బలోపేతం చేయడంతో పాటు సామాన్య,పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీకి మంజూరైన రూ.24.40 కోట్లతో పలు కీలక అభివృద్ధి పనులు చేపట్టనున్నామని తెలిపారు.

రూ.24.40 కోట్ల నిధులతో చేపట్టనున్న పనుల వివరాలు

మెడికల్ కాలేజీ, బాలుర, బాలికల హాస్టళ్లు, కిచెన్, డైనింగ్ హాల్, ప్రిన్సిపల్ క్వార్టర్స్‌కు సంబంధించిన సివిల్ పనులకు రూ.84 లక్షల 96 వేలు కేటాయించారు. వాటర్ సప్లై, శానిటరీ పనులు మెడికల్ కాలేజీ,?బాలుర, బాలికల హాస్టళ్లు,?కిచెన్, డైనింగ్ హాల్,?ప్రిన్సిపల్ క్వార్టర్స్ లో నీటి సరఫరా,పారిశుద్ధ్య సదుపాయాల కోసం రూ.21 లక్షల 57 వేలు కేటాయించారు. రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలు: ఎంసీడబ్ల్యూ?రోడ్లు, వాటర్ డ్రైనేజీ, సంపు, మిషన్ భగీరథ కనెక్షన్, 33 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్,700 ఆర్ఎంటీ కాంపౌండ్ వాల్,బీటీ రోడ్డు నిర్మాణం తదితర పనులకు రూ.1 కోటి 10 లక్షలు కేటాయించారు. ఎలక్ట్రిఫికేషన్,ఎలక్ట్రో మెకానికల్ సర్వీసెస్ అయిన విద్యుత్ సదుపాయాలు, ఎలక్ట్రికల్, మెకానికల్ సంబంధిత పనులకు రూ.17 లక్షల 78 వేలు కేటాయించారు. అదనపు సివిల్ పనుల కోసం రూ.1 కోటి 9 లక్షలు కేటాయించారు. సివిల్ వర్క్స్, వాటర్ సప్లై, శానిటరీ పనులకు రూ.1 కోటి 10 లక్షలు కేటాయించారు. మెడికల్ కాలేజీలో రెండు లిఫ్టుల ఏర్పాటు సహా వివిధ అదనపు అభివృద్ధి పనులను కూడా ఈ నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి కామారెడ్డి ప్రజల తరఫున, మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు, వైద్య సిబ్బంది తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.

కామారెడ్డి మెడికల్ కాలేజీకి 32 పీజీ సీట్లు మంజూరు కావడం సంతోషకరం

కామారెడ్డి మెడికల్ కాలేజీ రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన వైద్య విద్యా సంస్థగా ఎదుగుతోందని, దీనికి అదనంగా



32 పీజీ సీట్లు మంజూరు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని షబ్బీర్ అలీ అన్నారు. పీజీ సీట్ల మంజూరుతో వైద్య విద్యలో ఉన్నత చదువులకు మరిన్ని అవకాశాలు లభించడంతో పాటు,భవిష్యత్తులో నిపుణులైన వైద్యులను తయారు చేయడానికి ఈ కాలేజీ వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కామారెడ్డి మెడికల్ కాలేజీ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని, అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పిస్తుందని స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం,గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనం అందించాలని మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, బోధనా సిబ్బంది,సంబంధిత అధికారులకు షబ్బీర్ అలీ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు కేవలం నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, వారి ఆరోగ్యం, సంక్షేమం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని కోరారు. ఈరోజు మనం విద్యార్థులకు అందించే విద్య, సదుపాయాలు,మంచి భోజనం వారి భవిష్యత్తుకు పునాది అవుతాయని, ఇక్కడ చదువుకునే విద్యార్థులు రేపు దేశానికి సేవ చేసే వైద్యులుగా ఎదగాలని, పేద ప్రజలకు అండగా నిలిచే నిబద్ధత కలిగిన వైద్యులుగా వారు తయారవ్వాలి,అందుకు కాలేజీ యాజమాన్యం, బోధనా సిబ్బంది సమష్టిగా కృషి చేయాలి" అని ఆయన పేర్కొన్నారు.

త్వరలో క్రిటికల్ కేర్ సెంటర్ మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ ప్రారంభం

కామారెడ్డి వైద్య రంగ అభివృద్ధికి మరో ముందడుగుగా త్వరలోనే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ద్వారా క్రిటికల్ కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని షబ్బీర్ అలీ వెల్లడించారు. ఈ రెండు వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తే అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు మెరుగైన చికిత్స అందించడంతో పాటు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ముఖ్యంగా పేద కుటుంబాలు అత్యవసర వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. కామారెడ్డి మెడికల్ కాలేజీని మరింత అభివృద్ధి చేసి,అన్ని రకాల వైద్య సేవలు అందించే స్థాయికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని, కాలేజీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు.కామారెడ్డి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, వైద్య విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ ఉమారాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్ అండ్ బీ అధికారులు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్,?వైస్ ప్రిన్సిపాల్, మెడికల్ కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ జెట్ సోర్సింగ్ కార్మికుల పిఎఫ్, ఇన్సూరెన్స్ పెన్షన్స్ స్కీం డబ్బులు చెల్లించాలి

బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ దండి వెంకట్

ఇందూర్, బతుకమ్మ : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తూ గత నాలుగు సంవత్సరాల క్రితం మరణించిన పలువురు జెట్ సోర్సింగ్ కార్మికుల కుటుంబాలకు చట్టబద్ధంగా రావాల్సిన ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్), ఉద్యోగుల రాష్ట్ర బీమా (ఈఎస్ఐ), పెన్షన్ స్కీమ్ తదితర ఆర్థిక ప్రయోజనాలు అందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. తమ కుటుంబాల పోషణ కోసం జీవితాంతం కష్టపడి పనిచేసిన కార్మికులు మరణించిన తర్వాత,



వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాగా అందాల్సిన చట్టబద్ధమైన ప్రయోజనాలు కూడా అందకపోవడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా బాధిత కుటుంబ సభ్యులు తమకు రావాల్సిన హక్కుల కోసం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ, పీఎఫ్ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారన్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం సంబంధిత అధికారుల అలసత్వానికి, నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అత్యంత పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన బహుజన కార్మిక కుటుంబాలు తమ కుటుంబ పెద్దలను కోల్పోయి ఒకవైపు ఆర్థిక ఇబ్బందులతో,మరోవైపు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగలేక తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. తక్షణమే జోక్యం చేసుకొని సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపించి బాధిత కుటుంబాలకు రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ?పెన్షన్ తదితర ప్రయోజనాలను వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ధి రాములు, బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రాజేందర్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు సబ్బని లత, బీఎల్ టీయూ జిల్లా అధ్యక్షులు కె.మధు, నగర నాయకులు హైమద్ ఉసేన్, మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులు రేఖా, వసంత, కీర్తనా, శ్యామల, అనుషా, మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మున్నూరు కాపుల అభివృద్ధి కోసం కృషి చేస్తా

పంచముఖి మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వం తీసుకున్న బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: జిల్లా మున్నూరు కాపుల అభ్యున్నతికి, అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్ అన్నారు. సోమవారం పంచముఖి మున్నూరు కాపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు మిద్దె రవికుమార్, దారం పోతన్న, కార్యవర్గం ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచముఖి మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వం తీసుకున్నారు. సంఘ సభ్యులు జగన్మోహన్ పటేల్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్ మాట్లాడుతూ పంచముఖి మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. మున్నూరు కాపులు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలరని, ప్రతి ఒక్కరు ఐక్యత కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కాపులంతా ఎలాంటి భేషజాలకు పోకుండా ఒకరికొకరు సహాయ సహకారం అందించుకున్నపుడే కులం అభివృద్ధి చెందుతుందన్నారు. పంచముఖి మున్నూరు కాపు సంఘంలో 105 మంది సభ్యులు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండడం తనను ఆకర్షించిందన్నారు. పంచముఖి మున్నూరు సంఘంతో పాటు, అన్ని సంఘాల అభివృద్ధిని తాను ఆకాంక్షిస్తున్నానన్నారు. అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి మిద్దె రవికుమార్, దారం పోతున్న, కర్క రమేష్ లు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం మాజీ ఆర్టీసీ



చైర్మన్, మాజీ రూరల్ ఎమ్మెల్యేబాజిరెడ్డి గోవర్ధన్ తనయుడు బాజిరెడ్డి జగన్మోహన్ పటేల్ ను సంఘ సభ్యత్వం తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. పంచముఖి మున్నూరు కాపు సంఘం గురించి తనకు ముందే తెలుసని, అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఐక్యతతో ఉండటం అభినందనీయం అని చెప్పడంతో పాటు సంఘంలో సభ్యత్వం తీసుకున్నందుకు ఆయనకు సాదర స్వాగతంతో పాటు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కర్క రమేష్, గౌరవ అధ్యక్షులు ఆకుల శ్రీశైలం, ముఖ్య సలహాదారులు హరిదాస్ సాయి రెడ్డి, వైస్సాక్షి సంతోష్, ఉపాధ్యక్షులు ముకుందం శ్రీనివాస్, పెద్ద కాపులు ధర్మేందర్, జగదీష్, మారుతి, సహాయ కార్యదర్శి రఘునందన్, ప్రచార కార్యదర్శి సంతోష్, కార్యవర్గ సభ్యులు ఆకుల తిరుమల్, బొబ్బిలి కిషన్, రవీందర్, శివకుమార్, పంచముఖి మునూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలి..



రుద్రూర్, బతుకమ్మ : ప్రభుత్వ పాఠశాలలో వంట చేసే మధ్యాహ్న భోజన కార్మికుల బకాయి బిల్లులు చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ తరుపున సీఐటియు నాయకులు, వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికుల బకాయి బిల్లులు, గుడ్డు బిల్లులను ప్రభుత్వం చెల్లించడం లేదని అన్నారు. దీంతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పెట్టడం చాలా కష్టంగా మారిందని పేర్కొన్నారు. కావున మధ్యాహ్న భోజన కార్మికుల బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలంలోని రాణంపల్లి గ్రామంలో బీజేపీ కార్యకర్త జిలకరి మహేందర్ తండ్రి జిలకరి సాయిలు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బీజేపీ నాయకుల ద్వారా తెలుసుకున్న బాస్వాడ నియోజకవర్గ బిజెపి నాయకులు, ఎన్ఆర్ఐ కోనేరు శేశాంక్ వెంటనే స్పందించి వారి కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థిక సహాయం అందించి, వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు కటిక రామరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండూరి ప్రశాంత్ గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు బొజిగొండ అనిల్, బీజేపీ రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి వడ్ల సాయినాథ్, మండల నాయకులు జిలకర విజయ్, గాండ్ల ప్రవీణ్, బూత్ అధ్యక్షులు గొల్ల శంకర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తే సహించేది లేదు...

- కాంగ్రెస్ పార్టీ రైతులను, ప్రజలను ఎల్లప్పుడూ ఆదుకుంటుంది...



రుద్రూర్, బతుకమ్మ : కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం రుద్రూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజలను రైతులను ఆదుకుంటుందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నామని చెబుతుండగా, ప్రతిపక్షాలు మాత్రం ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేస్తున్నాయన్నారు. నిన్న జరిగిన టిఆర్ఎస్ పార్టీ విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నవంబర్ 5వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి, ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, ప్రజల సంక్షేమం కొరకు వివిధ పథకాలను ప్రవేశపెట్టి అందజేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజలను రైతులను ఆదుకుంటుందన్నారు. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ నిస్సార్, వార్డు మెంబర్ ఆమంద్ వెంకటేష్, నాయకులు కర్క అశోక్, పత్తి రాము, పార్వతి ప్రవీణ్, మాజీ ఎంపిటిసి గౌస్, రాయకూర్ సర్పంచ్ గంగారాం, అనిల్ పటేల్, సుదర్శన్ గౌడ్, చిక్కడపల్లి రవి, బర్ల చిట్టి, గాండ్ల శ్రీను, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తడపాకల్ స్కూల్లో షీ టీమ్స్ అవగాహన సదస్సు



ఏర్గట్ల; బతుకమ్మ; మండలంలోనితడపాకల్ జెడ్పి హెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్స్ ప్రతినిధులు విగ్నేష్,సుకన్య లు ఈవ్ టీజింగ్,సైబర్ క్రైమ్, మహిళల భద్రత,బాలికల రక్షణకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మహిళలు,బాలికలు ఎదుర్కొనే వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా,వేధింపులకు గురిచేసినా భయపడకుండ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, 112, 8712659795 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జావిద్,ఉపాధ్యాయ బృందం గంగాధర్, సుధాకర్, చక్రపాణి, దేవానంద్ గౌడ్,భూపతి, ఏర్గట్ల మండల పిఆర్టియు అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్,రాములు పాల్గొన్నారు.విద్యార్థులకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ప్రజావాణిలో ఏడు పిర్యాదులు స్వీకరణ ...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం ఏడు ఫిర్యాదులు వచ్చినట్లు ఇంచార్జ్ ఎంపీడీవో హరి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఇందులో రెవెన్యూ - 2, ఎడ్యుకేషన్ - 1, హౌసింగ్ -1, పంచాయతీ రాజ్ - 3 ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ పిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తామని ఆయన సూచించారు.



సమగ్ర శిక్షలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి

విచారణ జరుపాలని అదనపు కలెక్టర్ భుజంగరావుకు పీడీఎస్‌యూ వినతి



ఇందూర్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ పరిధిలోని సమగ్ర శిక్ష అభియాన్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వి.జాన్ సత్యపాల్‌పై వస్తున్న అక్రమ వసూళ్ల ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్ యూ డిమాండ్ చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షులు కర్క గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష పరిధిలోని కేజీబీవీలు, మోడల్ స్కూల్ హాస్టళ్లు, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్ల సిబ్బంది నుంచి వివిధ పనుల పేరుతో వి. జాన్ సత్యపాల్ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. సుమారు ఆరు నెలల క్రితం ఒక్కో మోడల్ స్కూల్ హాస్టల్ నుంచి రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకు వసూలు చేసేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు రావడంతో ఈ విషయాన్ని పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో పాటు పీడీఎస్ యూ?ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని తెలిపారు. డీఈఓ కార్యాలయం ఆధారాలు కోరగా సంబంధిత ఆధారాలను కూడా అందజేశామని, అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది తమ విధులకు సంబంధించిన పనుల కోసం సమగ్ర శిక్ష కార్యాలయానికి వచ్చినప్పుడు వారి నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా కేజీబీవీ, యూఆర్ఎస్‌లలో ఖాళీ పోస్టుల భర్తీ సమయంలో నియామక ప్రక్రియకు సంబంధించిన రికార్డులను తన ఆధీనంలో ఉంచుకుని, పోస్టులు ఇప్పిస్తామంటూ అభ్యర్థులతో ఫోన్‌లో మాట్లాడి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల ఖిల్లా యూఆర్ఎస్ పాఠశాలలో వర్కర్ల నియామక నోటిఫికేషన్‌కు సంబంధించి వచ్చిన దరఖాస్తులను సమగ్ర శిక్ష కార్యాలయంలో కాకుండా బయట ఇంటర్నెట్ సెంటర్‌లో నమోదు చేయించినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయనే సమాచారం కూడా సంబంధిత సెక్షన్ అధికారులకు లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు.అలాగే తన ఉద్యోగ విధులకు సంబంధం లేని ఫైళ్లను సైతం తన ఆధీనంలో ఉంచుకుంటూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఈఓ తదితర అధికారుల వద్దకు వెళ్లి సంతకాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా టెండర్ ఫైళ్లు, వేతనాల నిలిపివేతకు సంబంధించిన ఫైళ్లు, నియామక ప్రక్రియకు సంబంధించిన ఫైళ్ల విషయంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. గతంలోనూ, ప్రస్తుతం కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు మందలించినప్పటికీ ఆయన వ్యవహారశైలిలో మార్పు రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో సమగ్ర శిక్ష కార్యాలయంలోని ఇతర అధికారుల పాత్రపైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూనగర అధ్యక్షులు ఎండీ. నసీర్, నగర నాయకులు నితిన్, హేమాంజలి, భానుప్రియ, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకత ఏదీ?

అర్హులకు అన్యాయం జరిగిందంటూ గ్రామ సభలో సర్పంచ్?పాలకవర్గాన్ని నిలదీసిన గ్రామస్తులు

తెల్ల కాగితాలపై కమిటీ సభ్యుల సంతకాలు కార్యదర్శి వ్యాఖ్యలు వీడియోలో రికార్డు

సోమవారం ప్రజావాణిలో వీడియో ఆధారాలతో ఫిర్యాదు చేయాలని గ్రామస్తుల నిర్ణయం

సదాశివనగర్, బతుకమ్మ :

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగలేదని నిజమైన అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్తులు గ్రామ సభలో సర్పంచ్, పాలకవర్గం, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులను నిలదీశారు. గత అక్టోబర్ 2న నిర్వహించిన గ్రామ సభలో అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరగా ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు చేసి అర్హుల ఎంపికపై చర్చిస్తామని సర్పంచ్, గ్రామ కార్యదర్శి హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. అయితే ఆ రోజు సమస్యను పరిష్కరించకుండా దాటవేశారని ఆరోపించారు. అనంతరం రెండు పాలకవర్గ సమావేశాలు జరిగినప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయమై గ్రామ కార్యదర్శిని ప్రశ్నించగా సర్పంచ్ నుంచి సరైన సమాధానం రాలేదని కార్యదర్శి తెలిపినట్లు గ్రామస్తులు వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో విచారించి న్యాయం చేయాలని కోరుతూ అక్టోబర్ 16న మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో సంతోష్ కుమార్ కు) వినతిపత్రం సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు మండల స్థాయి నుంచి ఏ ఒక్క అధికారి కూడా గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అక్టోబర్ 30న జిల్లా స్థాయిలో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాజాగా నిర్వహించిన గ్రామ సభలోనూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగలేదని గ్రామస్తులు ఆరోపించారు. స్థానిక శాసనసభ్యులు ప్రత్యేకంగా కొన్ని పేర్లు ఎంపిక చేసినట్లు వారికే ఇండ్ల మంజూరు జరుగుతుందని కొందరి ప్రచారం తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజాప్రతినిధులు సూచించిన పేర్లకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఏ ప్రాతిపదికన ఆమోదం తెలిపారని, గ్రామస్థాయిలో అర్హతల పరిశీలన జరిగిందా లేదా అని గ్రామస్తులు ప్రశ్నించారు. అంతేకాకుండా, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల వద్దకు కారోబార్ ద్వారా తెల్ల కాగితాలు పంపించి సంతకాలు తీసుకున్నారనే విషయాన్ని కూడా గ్రామస్తులు ప్రస్తావించారు. ఎంపిక ప్రక్రియలో కమిటీ సభ్యుల పాత్ర ఏమిటి? లబ్ధిదారుల జాబితా మండల కార్యాలయంలోనే సిద్ధమైందా? గ్రామస్థాయిలో జరిగిన ఎంపిక ప్రక్రియ వెనుక ఉన్న వాస్తవాలేమిటి? అంటూ పలు ప్రశ్నలు లేవనెత్తారు. గ్రామ కార్యదర్శి,?సర్పంచ్, పాలకవర్గ సభ్యుల తీరుపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిజమైన నిరుపేదలు, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరగాలని, ఎంపిక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి పారదర్శకంగా లబ్ధిదారులను గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వినతిపత్రం సమర్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎంపిక ప్రక్రియపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. గ్రామ సభలో గ్రామస్తులు ప్రశ్నించిన సందర్భంగా గ్రామ కార్యదర్శి ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన వివరాలను వెల్లడించారని, ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడిన ప్రతి అంశాన్ని వీడియో రూపంలో రికార్డు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం నుంచి పేర్లు వచ్చినట్లు, గ్రామస్థాయిలో ఎంపిక చేసినట్లుగా చూపించి పైస్థాయికి పంపించినట్లు కార్యదర్శి వెల్లడించిన విషయాలు వీడియోలో ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సంతకాల కోసం తెల్ల కాగితాలు పంపించిన అంశంపై కూడా వీడియో ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఈ వీడియో ఆధారాలను ఉన్నతాధికారులకు సమర్పించి, ఎంపిక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



బాలల ప్రజావాణికి అనూహ్య స్పందన



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : బాలల హక్కుల వారోత్సవం ను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రత్యేకంగా నిర్వహించిన బాలల ప్రజావాణి కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్నారులు విద్య, వైద్యం, రవాణా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి, ఇతర సంబంధిత శాఖల అధికారులకు తమ సమస్యలను వివరిస్తూ అర్జీలు అందజేశారు. బాలలకు సంబంధించిన 18 ఫిర్యాదులు అందగా, వాటిలో చాలా వరకు అర్జీలను కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు అప్పటికప్పుడే పరిష్కరించారు. బాలలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా ప్రజావాణి కాన్ఫరెన్స్ హాల్ లో చిన్నారుల కోసం ప్రత్యేక డెస్క్ లను ఏర్పాటు చేసి, వారి నుండి వినతులు స్వీకరించేలా అధికారులను నియమించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు, విద్యా సదుపాయాలను బాలలు సద్వినియో గం చేసుకునేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాల్య వివాహాల నిరోధానికి అంకిత భావంతో కృషి చేయాలని, బడి ఈడు బాలలందరూ విద్యను అభ్యసించేలా చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు భుజంగరావు, రాజా గౌడ్, ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇంచార్జి డీఈఓ సాయాగౌడ్, జిల్లా సంక్షేమ అధికారిణి సౌందర్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి చైతన్య కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ జోష్న తదితరులు పాల్గొన్నారు.



ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

అధికారులతో సమీక్షలో

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : రాష్ట్రంలో డిసెంబర్ నెలలో ప్రతిష్టాత్మకంగా జరుగనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 లో భాగంగా నిజామాబాద్ జిల్లాలో డిసెంబర్ 13 నుండి ఐదు రోజుల పాటు టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు కొనసాగుతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఖేలో ఇండియా క్రీడా పోటీలను పురస్కరించు కుని కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం సంబంధిత అధికారులతో క్రీడల నిర్వహణ ఏర్పాట్లపై సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపారు.అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఖేలో ఇండియా పోటీలకు సంబంధించి టేబుల్ టెన్నిస్ కోసం నిజామాబాద్ జిల్లాను ఎంపిక చేయడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. మాక్లూర్ మండలం దాస్‌నగర్ సమీపంలోని నవ్య భారతి గ్లోబల్ స్కూల్ స్టేడియంలో ఖేలో ఇండియా గేమ్స్ లో భాగంగా టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు జరుగుతా యని అన్నారు. దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల నుంచి హాజరయ్యే క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చాలని, వసతి, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు తదితర అన్ని సదుపాయా లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, ఖేలో ఇండియా గేమ్స్ ను వేదికగా మలుచుకుని క్రీడలపై విద్యార్థులలో, యువతలో మరింత ఆసక్తి పెంపొందించేలా జిల్లాలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించా లని కలెక్టర్ సూచించారు. దీనివల్ల యువత మత్తు పదార్థాలు వంటి వాటికి దూరంగా ఉండేలా కృషి చేసినట్లు అవుతుంద న్నారు. అన్ని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు తెలిసేలా లోగో, మస్కట్ లను ప్రదర్శించాలని, సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలని, క్విజ్, పెయింటింగ్, డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతాల్లో కూడా ప్లెక్సీలు, లోగోలు, మస్కట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఐ.డి.ఓ.సీ, ఓల్డ్ కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లు, పార్కులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రముఖ ప్రాంతాల్లో మస్కట్, లోగోతో కూడిన కటౌట్లు, స్టాండీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026కు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఎన్ఎస్-ఎస్, ఎన్‌సీసీ, యువజన సంఘాలు, క్రీడా సంఘాల భాగస్వామ్యంతో ఖేలో ఇండియా రన్, వాకథాన్ లేదా సైక్లోథాన్ వంటి కార్యక్రమాలను చేపట్టి క్రీడల ప్రాధాన్యతను చాటాలన్నారు. సమీక్షలో ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీవైఎస్ఓ పవన్ కుమార్, ఇంచార్జి డీఈఓ సాయాగౌడ్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

బీజేపీ నాయకుడు హోటల్ శ్రీనివాస్



లింగంపేట్, బతుకమ్మ :రానున్న స్థానిక ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటలని నాయకుడు హోటల్ శ్రీనివాస్ సూచిం చారు. సోమవారం లింగంపేట్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాల యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం దిశగా బీజెపి పార్టీ నాయకులు పావులు కదుపు తున్న విష యం మండలంలోని ప్రజలకు తెలియజేయాలని వెల్లడించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అందరూ మమేకమై కృషి చేసి పార్టీని ఉన్నత స్థాయిలో ఉంచాలని స్పష్టం చేశారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గెలుపు బీజెపి దే కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కని దత్తు రాములు, రామచందర్, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల విష్ణువర్ధన్, మండల ఉపాధ్యక్షులు దురిశెట్టిరవి, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు తెనుగు మల్లయ్య, బిజెపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వడ్ల ఎల్లేశం, వార్డు మెంబర్ తల్వార్ సాయిలు, పారిపల్లి సంతోష్ కుమార్, మేదరి ప్రసాద్, బూత్ అధ్యక్షులు సున్నం రాజు, బొల్లు గణేష్, మహేష్, శ్రీకాంత్, కాశీరాం, ప్రశాంత్, అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలు మంజూరు చేస్తాం..!

ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



లింగంపేట్ బతుకమ్మ :ప్రజాసేవకు చేయడానికి తాను రాజకీయాల్లోకి వచ్చాననిప్రజల రుణం తీర్చుకుం టానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మో హన్ రావు వెల్లడించారు. సోమ వారం మండల కేంద్రంలోని జిఎన్ ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సూత న చెయుత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మట్టి వాసన తెలిసిన వ్యక్తినని అన్నారు. అసెంబ్లీలో మైక్ పట్టి ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం గురించి గర్జించి మాట్లాడినట్టు గుర్తు చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి సీతక్కతో పలుమార్లు కలిసి నియోజక వర్గానికి అత్యధికంగా నిధులు తీసుకువచ్చా అని అన్నారు. ఎల్లారెడ్డిలో గతంలో బస్టాండు లేక ఎంతో ప్రజలు ఇబ్బంది పడేవారని తాను ఎల్లారెడ్డి బస్టాండ్ను ఎంతో అందంగా తీర్చి దిద్దినట్లు తెలిపారు, అలాగే ప్రతి గ్రామంలో మహిళా సంఘాల కొరకు ఐకేపీ భవనాలు నిర్మిస్తున్నామన్నారు. అలాగే ప్రతి గ్రామంలో బతుకమ్మ వేయడానికి చెరువులకు, కుంటాలకు బతుకమ్మ మెట్లు కట్టిస్తున్నామన్నారు. ఇందుకు గాను కలెక్టర్ తో చర్చించి త్వరలోనే నిధులు మంజూరు చేయించానున్నట్లు ప్రకటించారు ఈ నవంబర్ 19 నుండి ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా సౌకర్యాన్ని అందిస్తున్నామని అన్నారు, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేసి 4,000 మంది యువతకు ఉద్యోగాలు కల్పించినట్లు ఆయన తెలిపారు అలాగే కరోనా సమయంలో ప్రతి ఊర్లో తాను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మందు పిచికారీ చేయించా అన్నారు. కరోనాకు అవసరమైన మందులు పంపిణీ చేశానని అన్నారు. మండలం లోని శెట్పల్లి సంగారెడ్డి శివారులో గల 674 సర్వే నంబర్లో గల భూ సమస్య పరిష్కరించి 120 మంది రైతులకు లబ్ధి చేకూరేల దాన్ని పరిష్కారం చేసినట్లు తెలిపారు. రైతుల 80 సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆంజనేయస్వామి గుడి లేని ఊరు లేదని ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని అన్నారు. నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో గల గ్రామాలకు ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని త్వరలోనే మరిన్ని తీసుకొస్తామన్నారు. సుమార్ గా 27 కోట్లతో అన్ని పాఠశాల మరమ్మతు పనులు చేయిస్తున్నట్లు వెల్లడించారు.మోతే గ్రామం దగ్గర రెండు వందల కోట్ల రూపాయలతో స్కూలును నిర్మిస్తున్నామని బడుగు బలహీన వర్గాల వారికి ఉన్నత విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ సందర్భంగా లింగంపేట్ నాగిరెడ్డిపేట్ ఎల్లారెడ్డి తదితర మండలాలకు సంబంధించిన నూతన వితంతువు ఒంటరి మహిళ గీత కార్మికుల పింఛన్లను ఆయన పంపించేశారు. కార్యక్రమం లో భాగంగా లింగంపల్లి కుర్దు ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలు కలిగిస్తున్న హాని గురించి నాటిక ప్రదర్శన చేశారు. ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. కామారెడ్డికి చెందిన జన చైతన్య కళా బృందానికి లక్ష రూపాయల విరాళాన్ని ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ , ఏఎంసీ చైర్మన్ రజిత, పిఏసిఎస్ చైర్మన్ లు నారగౌడ్, నాగరాజు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తాసిల్దార్ సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాయిరాం యాదవ్,ఎంపీవో మలహరి, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు సక్రనాయక్, ఉప సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు మన్నె బాలయ్య,ఎల్లారెడ్డి నియోజకవర్గ ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్ వివిధ గ్రామాల సర్పంచ్లు చైర్మన్లు డైరెక్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్లు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



మాక్లూర్, బతుకమ్మ : మాక్లూర్ మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అందజేశారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న అందని పెన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను అందుకున్న మాక్లూర్ మండల పెన్షన్ లబ్ధిదారులు ఆనందం వ్యక్త చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు రానివారు నిరుత్సాహ పడకుండా మళ్ళీ అప్లై చేసుకుంటే వచ్చే విధంగా చూస్తానన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వం సామాజిక భద్రత కల్పించేందుకు పెన్షన్లు అందిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు సర్పంచుల పోరం అధ్యక్షుడు వెంకటేష్ వివిధ గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో రాజేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆకుల కొండూర్ ప్రాథమిక పాఠశాలకు గ్రీన్ బోర్డుల విరాళం



నిజామాబాద్ రూరల్, బతుకమ్మ : శ్రీ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకుల కుండూరు ప్రాథమిక పాఠశాలకు నాలుగు గ్రీన్ బోర్డులను అందజేశారు. దీని విలువ సుమారు రూ. 10 వేల వరకు ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, తరగతి గదుల్లో డస్ట్-లెస్ బోర్డులు ఉండాలనే ఉద్దేశంతో గ్రీన్ బోర్డులను పాఠశాలకు అందించించామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

క్రీడలతోనే విద్యార్థుల్లో మానసిక దృఢత్వం, ఏకాగ్రత

ముప్కల్ క్రీడలకు పురిటిగడ్డ.. ఇక్కడి నుంచి ఎందరో జాతీయ క్రీడాకారులు వెలుగులోకి వచ్చారు

ముప్కల్‌లో ఘనంగా 70వ బాల్కొండ - ముప్కల్ మండల స్థాయి ఇంటర్ స్కూల్ క్రీడా పోటీలు

ప్రారంభించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



ముప్కల్, బతుకమ్మక్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో మానసిక స్థైర్యం, ఏకాగ్రత పెరిగి జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ధైర్యంగా ఎదుర్కొనే శక్తి లభిస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. ముప్కల్ జెడ్పీహెచ్ఎస్ (గ్రూపు) పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న 70వ బాల్కొండ మరియు ముప్కల్ ఉమ్మడి మండల స్థాయి ఇంటర్ స్కూల్ క్రీడా పోటీల (అండర్-14, అండర్-17 కబడ్డీ, ఖో-ఖో) ప్రారంభోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ముప్కల్ సర్పంచ్ కుమ్మల సాయమ్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ బి. చిన్నయ్య, చారులత, మాజీ ఎంపీపీ అధ్యక్షులు వెంకట రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నర్సారెడ్డి, వెంకటేశ్, వీడీసీ అధ్యక్షులు రాజేశ్వర్, సెక్రటరీ శ్రీధర్, ఎంఈఓ విష్ణువేని (బాల్కొండ), పీఈటీవీ గ్రూపూ) అధ్యక్షులు రవీందర్, గంగాధర్, గోపిరెడ్డి, శ్రీనివాస్, సంతోష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యామ్నాయ పంటలు పండించాలి.

ఏఈఓ. డి. స్నేహ



భీమ్ గల్, బతుకమ్మ :ఎల్ నినో ప్రభావం వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి, భూగర్భ జలలు థగ్గే అవకాశం ఉంధని , తద్వారా వర్షాభావ పరిస్థితులు నెలకొనే నేపథ్యంలో రైతులు వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలను సాగుచేయ్యాలని ఏఈఓ. డి. స్నేహ తెలిపారు. మండలంలోని చెంగల్ గ్రామంలో కొంత మంది రైతులు వరి కి బదులుగ ఆరు తడి సున్నా దున్నకం (జీరో ట్రిల్లింగ్)పద్ధతిన మొక్కజొన్న పండిస్తుండగా ఆ పంటను ఏఈఓ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రైతులందరు వరి సాగును మాని, దానికి ప్రత్యామ్నాయంగా శనిగలు, మినుములు, పెసర్లు లాంటి పంటలను పండించుకోవాలని సూచించారు.పంటలను సాగు చెయ అని చెపినా వ్యవసాయ శాఖ సుచన మెరాకు చెంగల్ గ్రామం లో కొద్ది మంది రైతులు వరి కి బధులుగ సున్నా దున్నకం (వతీశీ ిఅశ్రీశ్రీఘ్రవ) పద్ధతి లో మొక్కజొన్న పంట సాగు చెస్తునారు, ఈ రోజు ఏ.ఈ.ఓ డి. స్నేహ చెంగల్ గ్రామం లో క్షేత్ర సందర్శన చెసరు, పంట పరిస్థితి పరిశీలించారు.రైతు లూ వరి కి ప్రత్యమ్నం గా శనగలు,పెసలు, మినుములు సాగు చెసుకోవాలి అని సుచానా లూ ఇవ్వాడం జరిగింది.

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని వ్యక్తి హత్య

భర్తను హత్య చేసిన భార్య ఆమె ప్రియుడు అరెస్ట్



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉండడమే కాకుండా తరుచూ గొడవ పడుతున్న భర్తను అడ్డు తొలగించుకునేందుకు గొంతుపిసికి హత్య చేసిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ 1వ టౌన్ ఎస్ హెచ్ వో బూక్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ హెచ్ వో మాట్లాడుతూ నగరంలోని కొజ్జాకాలనీలో సజ్జాద్ ఖాన్ తన భార్య ఫర్హానా బేగం, నలుగురు పిల్లలతో కలిసి ఉండేవాడని తెలిపారు. భార్య, భర్తలు ఇద్దరు కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోశించుకునే వారని ఇదే క్రమంలో ఫర్హానా బేగంకు షేక్ మన్సూర్ తో ఏర్పడిన వివాహేతర సంబంధానికి దారి తీసిందని తెలిపారు. ఈ విషయం తెలిసిన సజ్జాద్ ఖాన్ భర్యతో తరుచూ గొడవ పడి కొట్టేవాడని తెలిపారు. భర్తను అడ్డుతొలగించుకుంటే చాలని ఫర్హానా బేగం పథకం రచించిందని, ఈ నెల 14న రాత్రి షేక్ మన్సూర్ ను ఇంటికి రప్పించిందని తెలిపారు. మద్యం మత్తులో ఉన్న షేక్ సజ్జాద్ ను టవల్ తో గొంతుకు ఉరి బిగించి హత్య చేశారని తెలిపారు. ఆదివారం ఉదయం తన భర్త చనిపోయాడని నాటకం ఆడేందుకు ప్రయత్నించిన గొంతుపై ఉన్న గాయాల ఆధారంగా సజ్జాద్ ది ఆత్మహత్య కాదు హత్యగా నిర్ధారించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి భర్తను హత్య చేసిన భార్య ఫర్హానా బేగం, ఆమె ప్రియుడు షేక్ మన్సూర్ లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ హెచ్ వో తెలిపారు.

80 క్వార్టర్స్‌లో జరిగిన చోరి కేసు చేదింపు

ఇద్దరు నిందితుల అరెస్ట్

బంగారు నగలు స్వాధీనం

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల 80 క్వార్టర్స్ ప్రాంతంలో జరిగిన దొంగ తనం కేసును చేదించినట్లు ఎస్సై సునీల్ తెలిపారు. సోమవారం నాగారం చౌరస్తా వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా వారిని అదుపులోకి తీసుకోగా వారిద్దరిని శ్రీకాంత్, పైసల్ గా గుర్తించారు. ఇటీవల స్టేషన్ పరిధిలోని 80 క్వార్టర్స్ లో ఓ ఇంట్లో జరిగిన చోరి కేసులో శ్రీకాంత్, పైసల్ లే నిందితులని విచారణలో తేలిందన్నారు. వారి వద్ద నుంచి రెండు బంగారు చైన్లు, ఒక వెండి బ్రాస్‌లెట్, ఒక బంగారు ముక్కు పుడకను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి,చట్టపరమైన చర్యల్లో భాగంగా న్యాయస్థానంలో హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.



పట్టణ అభివృద్ధికి పెద్దపీట

ఆరో వార్డులో డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభం



భీమ్ గల్, బతుకమ్మ : పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా భీమ్ గల్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగతరం చేస్తూ పట్టణ అభివృద్ధికి పెద్దపెట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బోదిరే నాగమణి స్వామి అన్నారు . పట్టణంలోని టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో పట్టణంలోని ఆరో వార్డులో చేపట్టనున్న డ్రైనేజ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ బోదిరే నాగమణి స్వామి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.టీ యు ఎఫ్ డీ సీ నిధులతో పట్టణంలోని అన్ని వార్డుల్లో డ్రైన్ ల నిర్మాణం, బీటీ రోడ్లు, సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని వివరించారు. ముఖ్యంగా డ్రైనల నిర్మాణం ద్వారా మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత మెరుగుపడుతుందని, ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన రోడ్లు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి తీసుకురావడమే మున్సిపల్ పాలకవర్గం ప్రధాన లక్ష్యమని అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా సంబంధిత అధికారులు పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు కూడా సహకరించాలని, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. గజానంద్, వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి చంటి లత నర్సయ్య, కౌన్సిలర్లు శ్రీజ నాగేంద్ర,తోట సతీష్, అంజుమ్ అలీ, సందీప్, సంగ్యా నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్స అనంతరావు, కాంగ్రెస్ నాయకులు చెప్ప గణేష్ ,మెండి దినేష్, నవీన్,నల్లూరు గంగామణి. ఆరో వార్డు ప్రజలు అరుగుల శ్రీను,భూపతి,దేవిదాస్,రాజన్న, లింబన్న,దయ్య నవీన్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం...

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



భిక్కనూరు,బతుకమ్మ :రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. సోమవారం కామారెడ్డి నియోజకవర్గంలోని భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్రాజూ) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడితేనే గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. రైతులకు పంట రుణాలు,నాణ్యమైనవిత్తనాలు, ఎరువులు, వ్యవసాయ అవసరాలకు సంబంధించిన సేవలు సకాలంలో అందేలా ప్రాజూజూలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అదేవిధంగా విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, ప్రతి గ్రామానికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. నూతన చైర్మన్ సురేందర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించిన షబ్బీర్ అలీ.. రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సమానంగా సేవలందిస్తూ ప్రాజూజూను మరింత బలోపేతం చేయాలని కోరారు. గ్రామస్థాయిలోనే రైతులకు అవసరమైన సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చిన్నచిన్న అవసరాల కోసం రైతులు అధికారుల



కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా ప్రాజూజూలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్ విండో చైర్మన్లు భీమ్ రెడ్డి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి వివిధ సహకార సంఘాల చైర్మన్లు సర్పంచులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

తన వీరాభిమాని కొత్త కారును స్వయంగా నడిపిన కల్వకుంట్ల కవిత



ఇందూర్, బతుకమ్మ : కల్వకుంట్ల కవితక్కపై తనకున్న అపారమైన అభిమానం మరోసారి ప్రత్యేకంగా చాటుకున్నారు. నాళేశ్వర్ గ్రామానికి చెందిన మగ్గరి హన్మండ్లు (హను) కవితక్కను ఎంతో అభిమానించే హన్మండ్లు ఇటీవల కొత్త కారును కొనుగోలు చేశారు. ఈ క్రమంలో సోమవారం నిజామాబాద్ లో కల్వకుంట్ల కవితక్క స్వయంగా ఆయన కొత్త కారును డ్రైవింగ్ చేయడం విశేషంగా నిలిచింది. గతంలో తన మీద అభిమానం తో బంగారు లాకెట్ కవిత పోటో తో చేయించి కవితకి బహుకరించాడు. తాను ఎంతో అభిమానించే నాయకురాలు తన కొత్త కారును స్వయంగా నడపడంతో హన్మండ్లు ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. తన అభిమాన నాయకురాలు కవితక్క చేతుల మీదుగా కొత్త కారు



నడపించుకోవడం తన జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేని మధురమైన జ్ఞాపకమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

జుక్కల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ రాజేశ్ చంద్ర



మద్నూర్, బతుకమ్మ : పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారికి సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర సిబ్బందికి ఆదేశించారు. సోమవారం ఆయన జుక్కల్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు తీరు, పెండింగ్ కేసులు, సీసీటీఎన్ఎస్ పనితీరును ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం సీపీ మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నేరస్తులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో బీట్ వ్యవస్థ, పెట్రోలింగ్‌ను మరింత పటిష్ఠం చేసి 'విజిబుల్ పోలీసింగ్' పెంచాలన్నారు. అలాగే సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. చివరగా సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్పీ, విధులను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూనే ఆరోగ్యంపై



ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ తనిఖీలో బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి, బిచ్కుంద సీఐ రవికుమార్, జుక్కల్ ఎస్సై మురళి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్ళ రాంపూర్ లో ఎమ్మెల్యే వేముల చేతుల మీదుగా మల్లన్న స్వామి ఆలయ ప్రారబోత్సవం

ఎమ్మెల్యే వేముల చే శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రత్యేక పూజలు

ఏర్గట్ల, బతుకమ్మ : మండలంలోని తాళ్లరాం పూర్ గ్రామంలో కొలువైన శ్రీ మల్లన్న స్వామి దేవస్థాన అభివృద్ధికి మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల కోసం 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడంతో సోమవారం ఆలయ ప్రాంగణంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముందుగా ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం శ్రీ మల్లన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అభివృద్ధి పనులు విజయ వంతంగా పూర్తయి భక్తులకు మెరుగైన సౌకర్యా లు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. అనంతరం యాదవ సంఘం సభ్యులతో ఎమ్మెల్యే ఆత్మీయంగా సమావేశమై మాట్లాడారు.ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు,ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ,శ్రీ మల్లన్న స్వామి దేవస్థాన అభివృద్ధికి అవసరమైన 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామ ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు ఆయనకు కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు.అనంతరం యాదవ సంఘం సభ్యులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంతో తాళ్ల రాంపూర్ గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.ఆలయ అభివృద్ధికి నిధులు సమకూరడంతో గ్రామస్తులు,యాదవ సంఘం సభ్యులు,భక్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజా పూర్ణానందం,తాజా మాజీ జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ మధుసూదన్,అశోక్ యాదవ్,తాళ్ళ రాంపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ యాదవ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభం..





బతుకమ్మ భిక్కనూరు: కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం బి బి ఎస్ చౌరస్తాలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో బోరు డ్రిల్లింగ్ పనులను ప్రముఖ వ్యాపారవేత్త విద్యావేత్త ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. సోమవారం దక్షిణ ప్రాంగణంలో ఆయన తన సొంత నిధులతో వేస్తున్న బోర్ డ్రిల్లింగ్ పనులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. దక్షిణ ప్రాంగణం అభివృద్ధిలో తన సహకారం ఎప్పుడూ ఉంటుందని క్యాంపస్ లోని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యతోపాటు విద్యార్థులు క్రీడల పట్ల దృష్టి సారించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్, అధ్యాపక బృందం, ఎస్సార్ ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు

దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం,దేవాలయ కమిటీ అధ్యక్షుడు ముస్కు మోహన్ రెడ్డి వెల్లడి

ఏర్గట్ల,బతుకమ్మ; ఏర్గట్ల మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్ర రోజు సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్, రాష్ట్ర కిసాన్ కేత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట అన్వేష్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యులు ఉప్పూర్ గ్రామ వాస్తవ్యులు భాష వేణుగోపాల్ యాదవ్, పాల్గొన్నారు.వీరిని దేవాలయ పూజారి రజిని పంతులు అర్చన పూజా కార్యక్రమం నిర్వహించి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.అలాగే శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ముస్కు మోహన్ రెడ్డి,గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు,సభ్యులు ఘనంగా స్వాగతం పలికి శ్రీ వెంకటేశ్వర స్వామి ఫోటో మెమెంటో బహుకరించి శాలువాతో సన్మానం చేయడం జరిగింది.శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఉత్సాహం సందర్భంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,అలాగే అన్నదాన కార్యక్రమానికి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుల సహాయ సహకారాలు అందజేయడం జరిగిందని దేవాలయ కమిటీ చైర్మన్ ముస్కు మోహన్ రెడ్డి తెలిపారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఉత్సాహాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఏర్గట్ల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి పల్లకి సేవను ఏర్గట్ల గ్రామ విధుల గుండ డప్పు వాయిద్యాలతో ఊరేగింపు ను నిర్వహించడంతో,గ్రామ ప్రజలు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారికి భక్తితో మంగళ హారతులతో దర్శనం చేసుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఏర్గట్ల గ్రామ ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుండాల ముత్తన్న,ఉపాధ్యక్షుడు సుదన వేణి నాగరాజ్ గౌడ్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ముస్కు మోహన్ రెడ్డి, ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ళ శివకుమార్,గడ్డం జీవన్ రెడ్డి,రేండ్ల రాజారెడ్డి,బద్దం లింగారెడ్డి,పన్నాల నర్సారెడ్డి,దండ బోయిన మేకల సాయన్న,కూరాకుల బోర్రన్న,మినుముల సాగర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ కవిత



ఇందల్వాయి,బతుకమ్మ ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి మండలంలోని దేవిగాడ్ తాండాకు చెందిన మాజీ సర్పంచ్ అంబర్ సింగ్ రాథోడ్, దేవి ఘాట్ ఆలయ పూజారి పూజారుల సంఘం అధ్యక్షులు శివరాం మహారాజ్ వాళ్ళ అమ్మ ఇటీవల అనారోగ్య రీత్యా మరణించిన విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు, కుటుంబ సభ్యులను టిఆర్ఎస్ నిజామాబాద్ రూరల్ ఇన్చార్జి అండగా ఉండాలని ఆదేశించారు, ఈ సందర్భంగా మాజీ ఎంపీ కవిత మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని జోష్యం చెప్పారు, రాబోయే ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మ రథం పట్టాలని విజ్ఞప్తి చేశారు, కార్యకర్తలు ఒక సంవత్సరం పాటు ఓపిక పట్టాలని హితవు పలికారు, ఇందల్వాయి మండలంలోని దేవిగాడ్ తండాలోని వివిధ కుటుంబాలను ఆమె ఈ సందర్భంగా పరామర్శించారు,ఆమె వెంట టిఆర్ఎస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, ఆసరా పెన్షన్ పత్రాల పంపిణీ



మద్నూర్, బతుకమ్మ : పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సోమూర్ సర్పంచ్ సంగ్రాం పటేల్ అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సోమూర్ గ్రామంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు మరియు ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆడపిల్లల వివాహాలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందడం నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. అలాగే అర్హులైన వృద్ధులు, ఇతర లబ్ధిదారులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తోందని తెలిపారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మనోహర్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

శ్రీ పార్వతి సిద్ధ రామేశ్వరాలయంలో కార్తీకమాస పూజలు..



బతుకమ్మ భిక్కనూరు: కామారెడ్డి జిల్లా భిక్కనూరులోని శ్రీ పార్వతి సిద్ధ రామేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం సందర్భంగా భక్తులు ఉదయం నుండే ఆలయం వద్దకు చేరుకుని స్వామివారిని ప్రత్యేక క్యూ లైన్ల ద్వారాదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వీరికి ఆలయంలోని అర్చకులు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. కార్తిక మాస మొదటి సోమవారం కావడంతో ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

ప్రభుత్వాలు మారినా ఆశా వర్కర్ల బతుకులు మారడం లేదు

రూ.18 వేల వేతనం కల్పించాలని కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల ధర్నా



ఇందల్వాయి, బతుకమ్మ : ఇందల్వాయి మండల ఆశ వర్కర్ల ఆవేదన ప్రభుత్వాలు మారుతున్నా ఆశా వర్కర్ల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని, చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్‌ను ఆశ్రయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమతో నిరంతరం వివిధ రకాల పనులు చేయిస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటోందని ఆరోపించారు. ఒకవైపు ఏఎన్ఎంలు, మరోవైపు వైద్యులు, సూపర్‌వైజర్లు వివిధ సర్వేల పేరుతో ఇంటింటికి పంపిస్తూ పని ఒత్తిడి పెంచుతున్నారని తెలిపారు. ఇంటింటి సర్వేలు, కుష్ఠు వ్యాధి సర్వేలు తదితర పనులన్నీ తమతోనే చేయిస్తున్నారని, పని విషయంలో మాత్రం ఎప్పటికప్పుడు ఒత్తిడి తెస్తున్నారని వాపోయారు.తమకు సరైన వేతనాలు అందించాలని అడిగితే పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు రూ.18 వేల వేతనం చెల్లించి తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని మాత్రమే ప్రభుత్వాన్ని కోరుతున్నామని స్పష్టం చేశారు. అనారోగ్యంతో ఉన్నా, కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా విధులకు హాజరుకావాలని ఒత్తిడి చేస్తున్నారని, అయితే తమ ఆరోగ్యం గురించి, తమ కుటుంబాల పరిస్థితి గురించి అడిగేవారు ఎవరూ లేరని కన్నీటిపర్యంతమయ్యారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టామని, జిల్లాల వారీగా కలెక్టర్లను కలిసి సమస్యలను వివరించినప్పటికీ సరైన స్పందన లభించడం లేదని అన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనం అందించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

స్వీట్లు, మసాలా ఆహారాలు, కొవ్వులు తిన్నాక కడుపునొప్పి వస్తుందా.. అయితే జాగ్రత్త.. ఎందుకంటే..?

వెబ్ డెస్క్, బతుకమ్మ:పండుగలు, వేడుకల సమయంలో నూనెలో వేయించిన పదార్థాలు, మసాలా కూరలు, స్వీట్లు వంటి రకరకాల ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం సాధారణం. ఇలాంటి విందు తర్వాత కడుపునొప్పి వస్తే చాలామంది అతిగా తినడం వల్లేనని భావిస్తారు. అయితే అకస్మాత్తుగా తీవ్రమైన కడుపు నొప్పి రావడం, దాంతోపాటు వాంతులు, జ్వరం లేదా పొత్తికడుపు ఉబ్బరం కనిపించడం సాధారణ జీర్ణ సమస్య కాదని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇవి శస్త్రచికిత్స అవసరమయ్యే అత్యవసర పరిస్థితులకు సంకేతాలు అయ్యే వీలు ఉంటుంది. నొప్పి ఎక్కడ మొదలైంది, ఎటువైపు వ్యాపిస్తోంది అనే విషయాలు సమస్యను గుర్తించడంలో వైద్యులకు సహాయపడతాయి.

కొవ్వు పదార్థాలను అధికంగా తింటే..
కొవ్వు పదార్థాలు ఎక్కువగా తీసుకున్న తర్వాత పిత్తాశయంలో రాళ్లు ఉన్నవారికి తీవ్రమైన నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. పిత్తాశయం ఆహారంలోని కొవ్వును జీర్ణం చేయడానికి అవసరమైన పిత్తరసాన్ని నిల్వ చేస్తుంది. అందులో కొలెస్ట్రాల్, ఇతర పదార్థాలు గట్టిపడి రాళ్లుగా ఏర్పడతాయి. ఈ రాళ్లలో ఏదైనా పిత్తరసం బయటకు వెళ్లే మార్గాన్ని అడుకుంటే కుడివైపు పక్కటెముకల కింద లేదా పొత్తికడుపు పైభాగంలో నొప్పి మొదలవుతుంది. ఈ నొప్పి వెన్ను లేదా కుడి భుజం వైపు వ్యాపించి కొన్ని గంటలపాటు ఉంటుంది. వికారం, వాంతులు కూడా వస్తాయి. పిత్తాశయంలో వాపు ఏర్పడితే దాన్ని తీవ్రమైన పిత్తాశయ వాపు అంటారు. ఇలాంటి సందర్భాల్లో ఆసుపత్రిలో చికిత్సతోపాటు పిత్తాశయాన్ని తొలగించే శస్త్రచికిత్స అవసరమవుతుంది. అలాగే పిత్తాశయ రాళ్లు లేదా అధికంగా మద్యం తీసుకోవడం వల్ల క్లోమగ్రంథిలో వాపు వచ్చే వీలు ఉంటుంది. దీనివల్ల పొత్తికడుపు పైభాగంలో తీవ్రమైన నొప్పి వచ్చి వెన్ను వరకు వ్యాపిస్తుంది. వాంతులు, జ్వరం, గుండె వేగంగా కొట్టుకోవడం కూడా కనిపిస్తాయి. తీవ్రమైన సందర్భాల్లో మూత్రపిండాలు, ఊపిరితిత్తులు సహా ఇతర అవయవాలపై ప్రభావం పడే ప్రమాదం ఉంటుంది.

అపెండిసైటిస్ అయితే..
అపెండిసైటిస్ సమస్యలో మొదట నాభి చుట్టూ నొప్పి మొదలై క్రమంగా పొత్తికడుపు కుడి దిగువ భాగానికి చేరుతుంది. నడిచినప్పుడు, దగ్గినప్పుడు లేదా కదిలినప్పుడు నొప్పి పెరుగుతుంది. ఆకలి తగ్గడం, వికారం, వాంతులు, జ్వరం కూడా ఉంటాయి. సాధారణంగా అపెండిక్స్‌ను శస్త్రచికిత్స ద్వారా తొలగించాల్సి ఉంటుంది. అది పగిలితే ఇన్ఫెక్షన్ పొత్తికడుపు అంతటా వ్యాపించి ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. పేగుల్లో అడ్డంకి ఏర్పడినప్పుడు నొప్పి అలలుగా రావడం, పొత్తికడుపు ఉబ్బడం, వాంతులు, మలం లేదా గ్యాస్ బయటకు రాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. గతంలో పొత్తికడుపు శస్త్రచికిత్స చేయించుకోవడం, హెర్నియా లేదా కణితులు ఉండడం దీనికి కారణాలు అవుతాయని నిపుణులు చెబుతున్నారు. పేగులకు రక్తప్రసరణ తగ్గే వాటి గోడలు దెబ్బతినే ప్రమాదం కూడా ఉంటుంది. అలాగే కడుపు లేదా పేగుల్లోని పుండు రంధ్రం పడితే అకస్మాత్తుగా తీవ్ర మైన నొప్పి, పొత్తికడుపు బిగుసు కుపోవడం, తాకితే నొప్పి రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. జీర్ణర సాలు పొత్తికడుపులోకి చేరడం వల్ల తీవ్రమైన ఇన్ఫెక్షన్ వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో అత్యవసర శస్త్రచికిత్స, యాంటిబయాటిక్ మందులు అవసరమవుతాయి.

వైద్య పరీక్షల్లో తెలుస్తాయి..
ఆసుపత్రికి చేరుకున్న తర్వాత వైద్యులు నొప్పి ఎప్పుడు మొదలైంది, ఎక్కడ ఎక్కువగా ఉంది, ఎలా మారు తోంది అనే వివరాలను తెలుసుకుంటారు. గతంలో పొత్తికడుపు శస్త్రచికిత్సలు, పిత్తాశయ రాళ్లు, వాడుతున్న మందులు, ఇతర ఆరోగ్య సమస్యల గురించి కూడా అడుగుతారు. రక్తపరీక్షల ద్వారా ఇన్ఫెక్షన్, వాపు, క్లోమగ్రంథి పనితీరు, కాలేయ పనితీరులో మార్పులను గుర్తిస్తారు. అల్ట్రాసౌండ్ ద్వారా పిత్తాశయ రాళ్లు, వాపును తెలుసుకోవచ్చు. అపెండిసైటిస్, పేగుల్లో అడ్డంకి లేదా పుండు పడినట్లు అనుమానం ఉంటే సీటీ స్కాన్ ఉపయోగపడుతుంది. రోగి పరిస్థితిని బట్టి చికిత్స నిర్ణయిస్తారు. పిత్తాశయం, అపెండిక్స్ తొలగింపు వంటి కొన్ని శస్త్రచికిత్సలను చిన్న కోతల ద్వారా కెమెరా, ప్రత్యేక పరికరాలతో చేసే విధానం ద్వారా నిర్వహిస్తారు. కొన్ని క్లిష్టమైన సందర్భాల్లో రోబో సహాయక శస్త్రచికిత్సను కూడా ఎంచుకోవచ్చు.

ఈ వ్యాధులు ఉంటే జాగ్రత్త..
మధుమేహం, అధిక బరువు, పిత్తాశయ రాళ్ల చరిత్ర ఉన్నవారు కొత్తగా వచ్చే కడుపునొప్పిని నిర్లక్ష్యం చేయకూడదు. తీవ్రమైన లేదా పెరుగుతున్న నొప్పి, పదేపదే వాంతులు, జ్వరం, కామెర్లు, తలతిరగడం, పొత్తికడుపు బిగుసుకుపోవడం లేదా ఉబ్బరం, మలం లేదా గ్యాస్ బయటకు రాకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి. ఆమ్లత్వానికి మందులు లేదా నొప్పి నివారణ ట్యాబ్లెట్లను వేసుకుని ఇంట్లోనే ఉండిపోకూడదు. పండుగ విందు తర్వాత స్వల్ప జీర్ణ సమస్యలు వస్తాయి. కానీ తీవ్రమైన కడుపునొప్పిని మాత్రం సాధారణ సమస్యగా భావించకూడదని నిపుణులు చెబుతున్నారు.

ప్రజావాణికి స్పందన కరువు

అధికారుల హాజరు... దరఖాస్తుదారులు నిల్...
బిప్రజావాణిపై ప్రజలకు తగ్గుతున్న నమ్మకం

ఇందల్వాయి, బతుకమ్మ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాల కోసం అధికారులు పనిచేయాలని సంకల్పంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణికి ప్రజల నుంచి స్పందన కరువైంది, ప్రజావాణిలో దరఖాస్తు చేసినప్పటికీ కనీసం స్పందించడం లేదని అధికారుల తీరుపై అసంతృప్తితో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి ప్రజలు కరువయ్యారు, ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు హాజరవుతున్నప్పటికీ, దరఖాస్తుదారులు మాత్రం కరువవుతున్నారు. గత రెండు మూడు వారాలుగా అధికారులు గైర్హాజరవుతున్నారనే కారణంతో ప్రజల్లో ప్రజావాణిపై నమ్మకం తగ్గుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో అనంతరావు ప్రజల అవసరాల కోసం పని చేయడానికి ముందుకు వస్తున్న సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఇందల్వాయి మండలానికి చెందిన పలువురు ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో ఫిర్యాదులను సమర్పించినప్పటికీ, వాటికి సరైన పరిష్కారం లభించకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి మారిందని ప్రజలు, రైతులు, వాపోతున్నారు. పిటిషన్ ఇచ్చినా న్యాయం జరగనప్పుడు మళ్లీ కార్యాలయానికి



వచ్చి దరఖాస్తులు ఇవ్వడం ఎందుకనే భావన ప్రజల్లో నెలకొంటోందని అంటున్నారు.అధికారులు ప్రతివారం క్రమం తప్పకుండా ప్రజావాణికి హాజరై ప్రజల సమస్యలను తెలుసుకుని, వచ్చిన దరఖాస్తులపై చర్యలు తీసుకుని పరిష్కారం చూపిస్తే ప్రజలు ఎందుకు వెనుకడుగు వేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు హాజరవుతున్నా ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శిస్తున్నారు.ఈ విషయంపై ఎంపీడీవో స్పందిస్తూ.. ఇకపై



ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు గైర్హాజరు కాకుండా చూడాలని, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వారు సమర్పించిన పిటిషన్లను పరిశీలించి బాధితులకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరినట్లు తెలిపారు.ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు నిజమైన పరిష్కార వేదికగా మారాలని, కేవలం పిటిషన్లు స్వీకరించడానికే పరిమితం కాకుండా సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

బ్రహ్మోత్సవాల కై శాస్త్రోక్తంగా అంకురార్పణ



భీమ్‌గల్ , బతుకమ్మ : శ్రీమన్నింబాచల క్షేత్రంపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్విఘ్నంగా ప్రారంభం కావాలని కోరుతూ అర్చకులు సోమవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభమైన స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు అంకురార్పణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, వైదిక సంప్రదాయాల ప్రకారం ఘనంగా నిర్వహించారు.



ఉత్సవాలు నిర్విఘ్నంగా ప్రారంభం కావాలని సంకల్పిస్తూ ముందుగా స్వామివారి గర్భాలయంలో విశ్వక్సేన పూజ నిర్వహించారు. అనంతరం స్వామివారిని పల్లకిలో కల్యాణ మండపానికి తీసుకువచ్చి పుణ్యాహవచనం, రక్షాబంధనం, శ్రీమద్భగవద్గీత పారాయణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా పుట్టమన్ను తీసుకొచ్చి ,



పన్నెండు పాత్రల్లో పుట్టమన్ను పోసి అందులో విత్తనాలు చల్లి, బీజాలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజాలు మొలకెత్తే ప్రక్రియ ద్వారా బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. స్వామివారి ఉత్సవాలు ప్రారంభం నుంచి ముగింపు వరకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా, సకల శుభాలు కలగాలని ప్రార్థిస్తూ ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సంబి పార్థసారథి కుటుంబ సభ్యులు, అర్చక బృందం పాల్గొన్నారు.

భారీగా నీటిని తోడేస్తున్న గ్రానైట్ క్వారీని ఎత్తివేయ్యండి

భూగర్భ జలాలను కాపాడండి
ఎంపీడీఓ ఆఫీస్ ఎదుట దేవన్ పల్లి వాసుల ధర్నా

భీమ్ గల్, బతుకమ్మ మండలంలోని దేవన్ పల్లి గ్రామ పరిధిలో నడుస్తున్న డిజైన్ రాక్ గ్రానైట్ క్వారీ, జంభో గ్రానైట్ క్వారీల్లో భారీ తవ్వకాలను చేపడుతున్న తరుణంలో వైకి వస్తున్న జల ఊటా నీటిని భారీ స్థాయిలో తోడేసి కాల్వల ద్వారగా వృధాగా వదిలేస్తున్న ఈ రెండు క్వారీలను వెంటనే ఎత్తివేయాలని దేవన్ పల్లి గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు దేవన్ పల్లి గ్రామస్థులు సోమవారం ప్రజావాణి నేపథ్యంలో స్థానిక ఎంపీడీఓ ఆఫీస్ కు తరలివచ్చి ఆఫీస్ ఎదుట బైఠయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు డిజైన్ రాక్, జంభో రాక్ క్వారీలను వెంటనే ఎత్తివేయాలని, గ్రామంలో భూగర్భ జలాలను కాపాడాలని నినాదలు చేశారు. అనంతరం ప్రజావాణిలో ఈ విషయమై ఎంపీడీఓ కు గ్రామ పంచాయతీ లేటర్ పాడ్ పై వ్రాసిన ఫిర్యాదును ఇచ్చారు. ఎంపీడీఓ తో గ్రామస్థులు మాట్లాడుతు ఈ క్వారీల్లో ఊరుతున్న నీటి ఊటలను వృధాగా ఎత్తిపోయడం కారణంగా గ్రామం లో త్రాగు, సాగు నీరు లేకుండా భూగర్భ జలాలు ఎత్తిపోతున్నాయని అన్నారు. అంతేకాకుండా క్వారీ నిర్వహణ భారీ వాహనాల



రాకపోకల కారణంగా గ్రామంలో దుమ్ము, దూళి,భారీ ప్రేలుళ్ళు కారణంగా ప్రజా ఆరోగ్యానికి, పర్యావరణానికి ప్రమాదం వాటిల్లుతోందని తెలిపారు. కాబట్టి వెంటనే ఈ క్వారీలను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు.

మెదడువాపుని ఎలా పసిగట్టాలి?

పిల్లల్లో మెదడువాపు సమస్య గురించి వినే ఉంటారు. మొదడులో ఇన్ఫెక్షన్ లేదా ఇన్ఫ్లమేషన్ వల్ల ఈ వ్యాధి వస్తుంది. సాధారణంగా బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌ల వల్ల మెదడువాపు వస్తుంది. కొన్నిసార్లు వ్యాధి నిరోధకత వల్ల కూడా మెదడువాపు వస్తుంది. మెదడువాపు ఇన్ఫెక్షన్స్ సీరియస్ కండీషన్. కొంతమందిలో మెదడు వాపు తీవ్రంగా ఉంటే మరణానికి దారితీస్తుంది. దీన్నుంచి కోలుకున్న వాళ్లలో సుదీర్ఘకాలం కొన్ని అనారోగ్య సమస్యలు ఉంటాయి. బ్రెయిన్ ఇన్ఫెక్షన్ నుంచి రికవరీ అయిన తర్వాత వాళ్ల ప్రవర్తన, మాట, ఎదుగులలో ఇబ్బందులు ఉంటాయి. కాబట్టి కొంతకాలంపాటు రిహేబిలిటేషన్ కేర్ అవసరం. అలాగే వైద్యులు సూచించినంత కాలం మందులు వాడాలి.

ఎలా తెలుసుకోవాలి?

మెదడువాపుని తొందరగా గుర్తించి, సరైన వైద్యం చేయించాలి. చిన్న పిల్లలకు చాలాసార్లు జ్వరం, జలుబు వస్తాయి. మెదడువాపు వచ్చినా ఈ లక్షణాలు ఉంటాయి. కాబట్టి తల్లిదండ్రులు మెదడువాపుని పసిగట్టలేరు. మెదడువాపు ఉన్న పిల్లల్లో జ్వరం, దగ్గు, జలుబు, వాంతులు, విరేచనాలు ఉంటాయి. ఫ్లూ జ్వరం బారినపడిన పిల్లలోనూ ఈ లక్షణాలు ఉంటాయి. అయితే.. మెదడువాపు ఉన్న పిల్లలు మగతగా ఉంటారు. కొంతమందికి ఫిట్స్ వస్తాయి. అధిక జ్వరం వల్ల పిల్లలకు ఫిట్స్ రావొచ్చు. అంత మాత్రాన వాళ్లకు మెదడువాపు వచ్చిందని భ్రమ పడొద్దు. పిల్లలకు అధిక జ్వరం వల్ల ఫిట్స్ వచ్చి తగ్గిన తర్వాత స్పృహలోకి వస్తారు. జ్వరం తగ్గగానే చలాకీగా ఉంటారు. ఆడుకునే ప్రయత్నం చేస్తారు. అదే మెదడువాపు ఉంటే.. ఫిట్స్ తగ్గిన తర్వాత స్పృహలో ఉండరు. మెదడువాపు ఉన్న పిల్లల్లో జ్వరంతోపాటు మగత ఉంటుంది. ఎక్కువగా నిద్రపోతారు. అతిగా స్పందిస్తారు. ఎదుటివాళ్లతో సరిగా మాట్లాడలేరు.పిల్లల్లో అధిక జ్వరంతోపాటు అధిక నిద్ర, మగత లక్షణాలు గుర్తిస్తే మెదడువాపు ఉందేమోనని అనుమానించాలి. ఆలస్యం చేయకుండా పిల్లల వైద్యులకు చూపించాలి. మెదడువాపుని త్వరగా గుర్తిస్తే సకాలంలో చికిత్స అందుతుంది. అందువల్ల దాని ప్రభావాన్ని తగించవచ్చు. మెదడువాపు వచ్చిన పిల్లలకు ఐసీయూలో చికిత్స అందిస్తారు. కొందరికి వెంటిలేటర్ అవసరం పడుతుంది. న్యూరాలజీ సపోర్ట్ అవసరం. నిరంతరం ఈసీజీతో మెదడు పనితీరు పరిశీలిస్తూ ఫిట్స్ వచ్చే ప్రమాదాన్ని గుర్తిస్తారు. ఈ ఇబ్బందిని తప్పించుకోవడానికి వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. క్యూలెక్స్ దోమ కుడితే వచ్చే మెదడువాపు (జపనీస్ ఎన్‌సెఫలైటిస్)కి వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. ఒకప్పుడు మెదడువాపు బారినపడ్డవాళ్లలో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ బాధితులే ఎక్కువగా ఉండేవారు. వ్యాక్సిన్



వచ్చిన తర్వాత మెదడువాపు బారినపడే పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గింది.